teenmaardesk@gmail.com

RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...

తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 136 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | బుధవారం | 11 సెప్టెంబర్ 2024 | పేజీలు : 08 | వెల ‘5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.


## మహిళా విశ్వవిద్యాలయానికి చాకలి ఐలమ్మ పేరు


### ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



హైదరాబాద్, సెప్టెంబర్ 10 (తీన్మార్ న్యూస్): సీఎం రేవంత్ రెడ్డి మరో చారిత్రక నిర్ణయం తీసుకున్నారు. కోఠి మహిళా విశ్వవిద్యాలయానికి చాకలి ఐలమ్మ పేరు పెడుతున్నట్టు ప్రకటించారు. మంగళవారం చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి కార్యక్రమం హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఎం కాంగ్రెస్ ప్రభుత్వం చాకలి

మిగతా 2 లో




# చట్టబద్ధతను కోల్పోతున్న స.హ చట్టం

### 19 నెలల నుండి కుర్చీలు ఖాళీనే.. పరిశీలన శూన్యమే

**కమిషనర్లు లేక కరువవుతున్న సమాచారం**

**ఇష్టారాజ్యాంగ పౌర సమాచార అధికారుల వైఖరి**

**తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్న పౌరులు**

సుమారు గత 19 నెలలుగా తెలంగాణ రాష్ట్రంలోని సమాచార కమిషన్‌లో ఒక్క కమిషనర్ కూడా లేకుండా పోయింది. ఈ సుదీర్ఘ ఖాళీలు సమాచార హక్కు (ఆర్‌టిఐ) చట్టం పట్ల ప్రభుత్వ నిబద్ధతపై తీవ్రమైన ఆందోళనలను లేవనెత్తుతున్నాయి. కమీషనర్లు లేకపోవడంతో పెండింగ్ మరియు ప్రస్తుత విజ్ఞప్తులు, ఫిర్యాదులు నిలిచిపోవడంతో కమిషన్ కార్యకలాపాలు స్తంభించిపోయాయి. ఫలితంగా చట్టం తన చట్టబద్ధతను కోల్పోతోంది, ప్రభుత్వ పారదర్శకత, జవాబుదారీతనంపై ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లుతోంది. పౌరులకు ప్రభుత్వ అధికారుల వద్ద ఉన్న సమాచారాన్ని యాక్సెస్ చేసే హక్కును అందించడం ద్వారా వారికి అధికారం కల్పించడానికి RTI చట్టం రూపొందించబడింది. అయితే తెలంగాణలో ప్రస్తుత పరిస్థితులు ఈ హక్కును నిర్వీర్యం చేస్తున్నాయి. సమాచార హక్కు చట్టం అమలును పర్యవేక్షించడానికి కమిషనర్లు లేకుండా, ప్రభుత్వాన్ని జవాబుదారీగా ఉంచడానికి కీలకమైన యంత్రాంగం లేకుండా పౌరులకు మిగిలిపోయింది.

.. వివరాలు 2లో

## పార్టీ మారిన ఎమ్మెల్యేలపై 4 వారాల్లో చర్యలు తీసుకోవాలి

### స్పీకర్ కార్యాలయాన్ని ఆదేశించిన హైకోర్ట్




2023 చివర్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో బీఆర్ఎస్, బీజేపీలు పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని హైకోర్టును ఆశ్రయించారు. ఈ క్రమంలో ఇరువైపుల వాదనలు విన్న హైకోర్టు పార్టీ మారిన ఎమ్మెల్యేలపై 4 వారాల్లోగా చర్యలు తీసుకోవాలని స్పీకర్ కార్యాలయాన్ని ఆదేశించింది.

హైదరాబాద్, సెప్టెంబర్ 10 (తీన్మార్ న్యూస్): ఒకవేళ చర్యలు తీసుకోకుంటే సుమోటోగా తీసుకుంటాని కోర్టు తెలిపింది. కాగా పార్టీ మారిన ఎమ్మెల్యేలపై హైకోర్టు ఇచ్చిన ఈ తీర్పుపై తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ స్పందించారు. పార్టీ

మిగతా 2 లో



ప్రభుత్వాన్ని ఎండగడుతున్నందుకే

## యూట్యూబ్ చానెళ్లపై అక్కసు

### ప్రభుత్వంపై మండిపడ్డ సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు

హైదరాబాద్, సెప్టెంబర్ 10 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వం మోసాలను ఎండగడుతున్నందుకే యూట్యూబ్ చానెళ్లపై సీఎం రేవంత్ రెడ్డి అక్కసు వెళ్లగక్కుతున్నారని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే

మిగతా 2 లో

## పెరిగిన ధరలకు అనుగుణంగా సంక్షేమ నిధులను పెంచాలి

### కేంద్ర ప్రభుత్వాన్ని కోరిన రాష్ట్ర మంత్రి సీతక్క



ప్రస్తుతం పెరిగిన ధరలకు అనుగుణంగా సంక్షేమ నిధులను పెంచాలని తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. గత పదేండ్లుగా కేంద్ర ప్రభుత్వం వృద్దులు, వికలాంగులు, వితంతుల నెలవారి పెన్షన్ మొత్తాన్ని పెంచలేదని గుర్తు చేశారు.

తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 10 (తీన్మార్ న్యూస్): వృద్దులు, వితంతులకు నెలకు రూ. 200, వికలాంగులకు రూ. 300 కేంద్రం ఇవ్వడం వల్ల ఆ పథకం లక్ష్యం నెరవేరడం లేదన్నారు. ఇక పేద వర్గాలకు సంబంధించిన పలు స్కీంల్లో కేంద్ర ప్రభుత్వం కోతలు విధించడాన్ని సీతక్క సరికాదన్నారు. యూపీలోని ఆగ్రాలో

మిగతా 2 లో



## గణేష్ విగ్రహాల నిమజ్జనాలపై హైకోర్టు కీలక తీర్పు

### హుస్సేన్‌సాగర్‌లో గణేష్ నిమజ్జనానికి గ్రీన్‌సిగ్నల్

హైదరాబాద్, సెప్టెంబర్ 10 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్‌లో గణేష్ విగ్రహాల నిమజ్జనాలపై తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. హుస్సేన్‌సాగర్‌లో గణేష్ విగ్రహాల నిమజ్జనానికి కోర్టు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. హైదరాబాద్‌లోని హుస్సేన్‌సాగర్‌లో గణేష్ విగ్రహాల నిమజ్జనం అంశంపై హైకోర్టులో లాయర్ వేణుమాధవ్ పిటిషన్ దాఖలు చేశారు. హుస్సేన్‌సాగర్‌లో విగ్రహాల నిమజ్జనం చేయవద్దని గతంలో ఇచ్చిన హైకోర్టు ఆదేశాలు అమలు చేయాలని పిటిషనర్ తన పిటిషన్‌లో

మిగతా 2 లో

## స్టేట్ ఎలక్షన్ కమిషన్ నియామకానికి సర్కార్ కరసత్తు

### బ్యూరోక్రట్స్ మధ్య నెలకొన్న తీవ్ర పోటీ




హైదరాబాద్, సెప్టెంబర్ 10 (తీన్మార్ న్యూస్): స్టేట్ ఎలక్షన్ కమిషన్ నియమించేందుకు ప్రభుత్వం కరసత్తు చేస్తున్నది. అందుకోసం పలువురు రిటైర్డ్ ఐఏఎస్‌లతోపాటు సర్వీసులో ఉన్న ఐఏఎస్‌ల పేర్లను కూడా పరిశీలిస్తున్నట్లు తెలిసింది. వివాదరహితుడు, సమర్థుడైన బ్యూరోక్రట్‌కు కమిషన్ బాధ్యతలు అప్పగించాలని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. ఇంతకాలం

మిగతా 2 లో



## వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని స్మరించిన కెసిఆర్

హైదరాబాద్, సెప్టెంబర్ 10 (తీన్మార్ న్యూస్): తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె పోరాట స్ఫూర్తిని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ స్మరించుకున్నారు. ఈ మేరకు మంగళవారం ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ మహిళాశక్తికి, బహుజన

మిగతా 2 లో

## రాష్ట్రంలో కేంద్ర 16వ ఆర్థిక సంఘం పర్యటన

### సీఎం రేంవత్ రెడ్డి, మంత్రులతో ఫైనాన్స్ కమిషన్ తో భేటీ




.. వివరాలు 2లో



## బీసీ కులగుణనపై హైకోర్టు కీలక ఆదేశాలు జారీ

### 3నెలల్లో నివేదిక సమర్పనకు ప్రభుత్వానికి ఆదేశాలు

.. వివరాలు 2లో

## కాంగ్రెస్ ప్రభుత్వంలో మరో ఘనత

### పెండింగ్ మెడికల్ కాలేజీల పర్మిషన్లకు కేంద్రం గ్రీన్ సిగ్నల్




తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 10 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వం మరో ఘనత సాధించింది. పెండింగ్‌లోని మెడికల్ కాలేజీల పర్మిషన్లను తీసుకువచ్చింది. యాదాద్రి, మెదక్, మహేశ్వరం, కుత్బుల్లాపూర్ మెడికల్ కాలేజీలకు కేంద్ర

మిగతా 2 లో

## పార్టీ మారిన ఎమ్మెల్యేలపై 4 వారాల్లో చర్యలు తీసుకోవాలి

మొదటి పేజీ తరువాయి

ఫిరాయింపుల కేసు కోర్టు పరిధిలో ఉందని పార్టీ మారిన వారిపై చర్యలకు కోర్టు నాలుగు వారాల గడువు ఇచ్చిందన్నా రు. అలాగే తాము నిబంధనల ప్రకారం నడుచుకుంటామని తాను తీసుకునే నిర్ణయం రాబోయే కాలంలో తెలుస్తుందని చెప్పుకొచ్చినట్లు తెలుస్తుంది. కాగా స్పీకర్ తీసుకునే నిర్ణయంపై పార్టీ మారిన ఎమ్మె ల్యేలతో పాటు ఆయన అనుచరులలో తీవ్ర ఆందోళన కలిగిస్తుంది.

## ప్రభుత్వాన్ని ఎండగడుతున్నందుకే యూట్యూబ్ చానెళ్లపై అక్కసు

మొదటి పేజీ తరువాయి

హరీశ్‌రావు మండిపడ్డారు. రేవంత్ రెడ్డి యూట్యూబ్ చానెళ్లను తక్కువ చేసి మాట్లాడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు హరీశ్‌రావు తెలిపారు. హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. య్యూట్యూబ్ ఛానెళ్లను తక్కువ చేసి మాట్లాడటం విడ్డూరం వారిని నమ్ముకొని అధికారంలోకి వచ్చి ఇప్పుడు విమర్శలు చేస్తున్నవు. ఇప్పుడు మీ అక్రమాలను, మాట తప్పిన తీరును, మీ మోసాలను ఎండగడుతుంటే యూట్యూబ్ చానెళ్లను తక్కువ చేసి మాట్లాడం చాలా విడ్డూరంగా ఉంది. రేవంత్ రెడ్డి అవసరానికి తగ్గట్టు ప్రవర్తిస్తున్నారు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ఓడ దాటెదాక ఓడ మల్లన్న ఓడ దాటినంక బోడి మల్లన్న అన్న చందంగా రేవంత్ తీరు ఉంది. ఈ యూట్యూబ్‌లను నమ్ముకునే గత ప్రభుత్వం మీద ఆరోపణలు చేశావు కదా? గత ప్రభుత్వం మీద అబద్దాలు చెప్పించి అధికారంలోకి వచ్చావు కదా.. అవే యూట్యూబ్ చానెళ్లు నీ భండారాన్ని, నీ అక్రమాలను, నీ అవినీతిని, నీ డొల్ల తనాన్ని, నువ్వు మాట తప్పిన తీరును, ప్రజలకు చేసిన మోసాలను బయటపెడతుంటే ఇవాళ నీవు తట్టుకోలేకపోతున్నావు. తట్టుకోలేక నీ అక్కసును యూట్యూబ్ చానెళ్లను ఎండగడుతున్నావు. నీ గురించి ప్రజలకు అర్థమైపోయింది. బిడ్డా నిన్ను గద్దె దించడానికి ఈ రాష్ట్రంలోని యూట్యూబ్ ఛానళ్ళు ఒక్కటైతయి. నీ భండారాన్ని బయట పెడుతయి జాగ్రత్త అని రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు హెచ్చరించారు.

## వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని స్మరించిన కెసిఆర్

మొదటి పేజీ తరువాయి

ధీరత్వానికి ఐలమ్మ ప్రతీకగా నిలిచారు. తెలంగాణ రాష్ట్ర సాధనకోసం సాగిన ఉద్యమంలో వారి పోరాట స్ఫూర్తి ఇమిడివున్నది. ప్రజావ్యతిరేక పాలనపై ధిక్కారాన్ని ప్రకటించిన చాకలి ఐలమ్మ ప్రతిఘటనా తత్వం ఎల్లవేళలా ఆదర్శమని కేసీఆర్ కొనియాడారు. ఐలమ్మ స్ఫూర్తిని కొనసాగించేదిశగా వారి జయంతిని తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఏటా అధికారికంగా నిర్వహించాలని గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు.

## గణేష్ విగ్రహాల నిమజ్జనాలపై హైకోర్టు కీలక తీర్పు

మొదటి పేజీ తరువాయి

కోరారు. ఈ క్రమంలో హైడ్రాను కూడా పిటిషనర్ ప్రతివాదిగా చేర్చాలని కూడా కోరారు. ఈ పిటిషన్‌పై ధర్మాసనం మంగళవారం విచారణ చేపట్టింది. ఈ క్రమంలో హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనాలు వద్దని పిటిషనర్ తన వాదనలు వినిపించారు. గతేడాది ఇచ్చిన తీర్పునే ఈసారి కొనసాగించాలని రిక్వెస్ట్ చేశారు. అదేవిధంగా హైడ్రాను కూడా ఇందులో ప్రతివాదిగా చేర్చాలని కోరారు. పూర్తి వాదనలు విన్న ధర్మాసనం హైడ్రాను ప్రతివాదిగా చేర్చేందుకు నిరాకరించింది. ఆ పిటిషన్‌ను హైకోర్టు ధర్మాసనం తోసిపుచ్చింది. చివరి నిమిషంలో కోర్టు ధిక్కరణ పిటిషన్ సరికాదని కోర్టు తప్పుబట్టింది. విగ్రహాల నిమజ్జనం విషయంలో 2021లో ఇచ్చిన ఆదేశాలనే పాటించాలని హైకోర్టు తీర్పు ఇచ్చింది. దీంతో హుస్సేన్ సాగర్‌లో వినాయక నిమజ్జనాలకు లైన్ క్లియర్ అయింది.

## స్టేట్ ఎలక్షన్ కమిషన్ నియామకానికి సర్కార్ కరసత్తు

మొదటి పేజీ తరువాయి

కమిషనర్ గా పనిచేసిన పార్థసారథి పదవీ కాలం రెండు రోజుల క్రితం ముగియడంతో కొత్త కమిషనర్ ఎంపిక అనివార్యమైంది. బ్యూరోక్రట్స్ మధ్య తీవ్ర పోటీ స్టేట్ ఎలక్షన్ కమిషనర్ పదవి కోసం బ్యూరోక్రట్స్ మధ్య తీవ్ర పోటీ నెలకొన్నది. ఒకసారి అపాయింట్ అయితే ఐదేళ్లపాటు ఆ పదవిలో ఉండవచ్చు. దీంతో రిటైర్డ్, సర్వీసులో ఉన్న ఐఏఎస్‌లు పెద్ద ఎత్తున పోటీ పడుతున్నారు. మరో ఏడాది, ఏడాదిన్నరలో రిటైర్డ్ కానున్న ఆఫీసర్లు సైతం ప్రయత్నాలు చేస్తున్నారు. అందుకోసం తమకు ఉన్న లాబీయింగ్ మొత్తాన్ని ఉపయోగిస్తున్నారు. కొందరు రిటైర్డ్ ఐఏఎస్ లు ఏకంగా ఢిల్లీ కాంగ్రెస్ నేతల ద్వారా ప్రయత్నాలు చేస్తున్నట్టు ప్రచారం జరుగుతున్నది. అయితే సీఎం రేవంత్ రెడ్డి మాత్రం సమర్థుడైన బ్యూరోక్రట్ కు బాధ్యతలు అప్పగించాలని భావిస్తున్నారు. రాజకీయాలకు అతీతంతా వ్యవహరించే ఆఫీసర్‌ను అపాయింట్ చేసేందుకు మొగ్గుచూపుతున్నట్టు తెలిసింది. ఈ మధ్యే పదవీ కాలం ముగిసిన పార్థసారథి నాలుగేళ్లు మాత్రమే కమిషనర్ గా పనిచేశారు. మరో ఏడాదిపాటు ఆయన పనిచేసే అవకాశం ఉండటంతో ఆయన తన పదవీకాలాన్ని పొడిగించుకునే పనిలో ఉన్నట్టు ప్రచారం జరుగుతున్నది. అయితే సీఎం రేవంత్ మాత్రం కొత్త వ్యక్తిని అపాయింట్ చేయాలని నిర్ణయానికి వచ్చినట్టు సమాచారం.

## మహిళా విశ్వవిద్యాలయానికి చాకలి ఐలమ్మ పేరు

మొదటి పేజీ తరువాయి

ఐలమ్మ స్ఫూర్తితో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ పాత్ర చరిత్ర పుటల్లో నిలిచి పోతుందని కొనియాడారు. భూముల ఆక్రమణలను నిజాం కాలంలోనే ఐలమ్మ అడ్డుకున్నారని దీనిని స్ఫూర్తిగా తీసుకొని ఇప్పుడు హైడ్రాను ఏర్పాటు చేశామని ప్రభుత్వ స్థలాలను ఆక్రమణలను అడ్డుకుంటున్నామని తెలిపారు. అలాగే చెరువులకు నిలయమైన హైదరాబాద్ నగరంలోని చెరువులను కుంటలను కాపాడుతున్నామని సీఎం అన్నారు. చాకలి ఐలమ్మ పేరును కోఠి మహిళా విశ్వవిద్యాలయానికి పెడుతున్నట్టు ప్రకటించిన సీఎం రేవంత్ రెడ్డి. ఐలమ్మ మనుమరాలు శ్వేతను మహిళా కమిషన్ సభ్యురాలిగా నియమిస్తున్నట్టు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## హైడ్రాకు భారీగా సిబ్బందిని కేటాయించిన ప్రభుత్వం

### ఈ క్రమంలో తెలంగాణ పోలీస్ శాఖ కీలక నిర్ణయం


### ఏకంగా పోలీస్ స్టేషన్ ఏర్పాటునకు రంగం సిద్ధం



హైదరాబాద్, సెప్టెంబర్ 10 (తీన్మార్ న్యూస్): మహా నగరంలో చెరువుల సంరక్షణ, అక్రమ నిర్మాణాల కూల్చివేతలే లక్ష్యంగా హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) దూసుకెళున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో తెలంగాణ పోలీస్ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. తాజాగా హైడ్రాకు భారీగా సిబ్బందిని కేటాయించింది. హైడ్రాకు 15 మంది సీఐ స్థాయి, 8 మంది ఏఎస్ఐ అధికారుల కేటాయించారు. పోలీస్ స్టేషన్ ఏర్పాటునకు రంగం సిద్ధం చేశారు. ఈ మేరకు శాంతి భద్రతల అదనపు డీజీ మహేష్ భగవత్ ఉత్తర్వులు జారీ చేశారు. అక్రమదారులపై కేసులు, విచారణను ఈ సిబ్బంది ముమ్మరం చేయనున్నారు. అయితే పలుచోట్ల కూల్చివేతలను స్థానికులు అడ్డుకుంటున్నారు. హైడ్రా అధికారులపై తిరగబడుతూ వారి విధులకు ఆటంకం కలిగిస్తున్నారు.

# చట్టబద్ధతను కోల్పోతున్న స.హ చట్టం




తెలంగాణ బ్యూరో, ఆగస్టు 24 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో సమాచార హక్కు వినియోగానికి ఖాళీ కమిషన్ అడ్డుపడుతున్నది. సుమారు గత 19 నెలలుగా తెలంగాణలో సమాచార కమిషనర్లు లేక పౌరులకు సమాచారం పొందుటలో ఇబ్బందులు తప్పడం లేదు. చట్టభద్ధంగా 30రోజులు అందని సమాచారం చట్టభద్దతను కోల్పోతున్నది. సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారం కోసం దరఖాస్తు చేసినా వారికి సమాచారం అందని ద్రాక్షగానే పరిస్థితులు నెలకొన్నాయి. ఆర్టీఐ దరఖాస్తు చేసిన 30రోజుల్లోగా సమాచారం ఇవ్వాలి. స్వేచ్ఛకు సంబంధించిన దరఖాస్తు అయితే 48 గంటల్లోనే అందించాలి అని చట్టం చెబుతున్నా.. దీన్ని అమలు పర్చేవారు ఆరా కోరాగానే ఉన్నారు. అధికారులను అడిగితే సమాచారం ఇవ్వరు, అంతా రహస్యమే..? కమిషన్ కు సమాచారంపై అప్పీలు చేసినా, ఫిర్యాదు చేసినా వాటిని విచారించే కమిషనరే లేరు. గత సంవత్సరం 2023 ఫిబ్రవరిలో పూర్తి స్థాయి కమిషనర్లు పదవీ విరమణ కాగా కమిషన్ మొత్తం కూడా ఖాళీ అయింది. అప్పిళ్ల, పిర్యాదుల విచారణలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నట్టు కమిషన్ పరిస్థితి ఉన్నది. సుమారు 18 నెలల పాటు తెలంగాణ రాష్ట్ర కమిషన్ లో సమాచార హక్కు చట్టం అమలు పర్యవేక్షణ, పరిశీలన, అప్పిళ్ల, పిర్యాదుల పరిష్కారాలు కమిషనర్లు లేక వేలకొద్ది పెండింగ్ లోనే ఉండిపోతున్నాయి. వీటి పరీష్కారమెప్పుడు.. మరి కొత్తగా వచ్చే వాటి పరిష్కారమెప్పుడు అనేది అంతుచిక్కడం లేదు. గత ప్రభుత్వం కానీ, ప్రస్తుత ప్రభుత్వం కానీ హక్కు పరిరక్షణకు సత్వర చర్యలు తీసుకోవడంలో నిమ్మకు నిరెత్తినట్టు వ్యవహారిస్తున్న తీరు చూస్తుంటే సమాచార హక్కు చట్టంపై తెలంగాణ పాలకులకు చిత్తశుద్ధి లేదని విదితమవుతుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వాలు ప్రజలకోసమే పనిచేస్తున్నాయా లేక.. స్వలాభం కోసం జాప్యం చేస్తున్నాయా అనే సందేహాలు తలెత్తుతున్నాయి. సమాచార కమిషనర్లు లేక చట్టం చట్టభద్దతను కోల్పోతున్నదని పౌరులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే కమిషనర్లను నియమించాలని డిమాండ్ చేస్తున్నారు.

**ఆలస్యమవుతున్న ప్రతిస్పందనలు (సమాచారం)**

రాష్ట్రంలో ఒక్క సమాచార కమిషనర్ కూడా లేకుపోవడంతో RTI అభ్యర్థనల బ్యాక్‌లాగ్ పెరుగుతుంన్నది. ఇది పౌరులకు సమాచారం అందించడంలో గణనీయమైన జాప్యానికి దారి తీస్తుంన్నది.

**తగ్గిన జవాబుదారీతనం**

RTI చట్టం ప్రభుత్వంలో పారదర్శకత మరియు జవాబుదారీతనాన్ని ప్రోత్సహించడానికి రూపొందించబడింది. కమీషనర్ల లేక ఈ లక్ష్యాలపై దెబ్బ తీస్తుంది. ఎందుకంటే సమ్మతిని పర్యవేక్షించడానికి మరియు అమలు చేయడానికి కమిషనర్లు అందుబాటులో లేరు.

**పెరిగిన నాన్-కాంప్లైన్స్**

కమీషనర్‌లతో లేకపోవడంతో పిర్యాదులు, అప్పిళ్ళ పై పర్యవేక్షణ మరియు నిబంధనలకు అనుగుణంగా జరిమానాల అమలు లేదు. ఇది చట్టం ప్రకారం %=×% అభ్యర్థనలకు ప్రభుత్వ అధికారులు ప్రతిస్పందించని మరిన్ని సందర్భాలకు దారి తీస్తుంన్నది.

**పబ్లిక్ ఫ్రస్ట్రేషన్**

పౌరులు తమ అభ్యర్థనలను సమాచార అధికారులు సకాలంలో మరియు సమర్థవంతంగా నిర్వహించకపోవడంతో RTI ప్రక్రియతో విసుగు చెందుతున్నారు. ఇది ప్రభుత్వంపై నమ్మకాన్ని మరియు RTI చట్టం యొక్క ప్రభావాన్ని దెబ్బతీస్తుంన్నది.

**చట్టపరమైన సవాళ్లు**

RTI చట్టం యొక్క ప్రభావవంతమైన పనితీరు కోసం కమీషనర్‌ల పూర్తి పూరకాన్ని కలిగి ఉండటం యొక్క ప్రాముఖ్యతను భారత సుప్రీంకోర్టు నొక్కి చెప్పింది. అవసరమైన కమిషనర్లను నియమించడంలో రాష్ట్రం విఫలమైతే చట్టపరమైన సవాళ్లు తలెత్తవచ్చు.

## పెరిగిన ధరలకు అనుగుణంగా సంక్షేమ నిధులను పెంచాలి

మొదటి పేజీ తరువాయి

రెండు రోజుల పాటు కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన సామాజిక న్యాయం, సాధికారత సదస్సులో మంత్రి సీతక్క మంగళవారం ప్రసంగించారు. పేదలు, అట్టడుగు వర్గాల ప్రజల సంక్షేమం కోసం రేవంత్ రెడ్డి నేత్రుత్వంలోని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. దీంతో పాటు కేంద్ర పథకాల నిధులను పెంచాల్సిన అవసరాన్ని సీతక్క ప్రధానంగా ప్రస్తావించారు. మొత్తం పది నిమిషాల పాటు సాగిన ప్రసంగంలో ఇటు రాష్ట్ర అవసరాలను నివేదించడంతో పాటు అటు కేంద్ర పథకాల్లో లోటు పాట్లపై తెలంగాణ ప్రభుత్వ వైఖరిని సీతక్క స్పష్టం చేశారు. షెడ్యూల్డ్ కులాలు, ఇతర వెనుకబడిన తరగతులు, వయో వృద్దులు, డ్రగ్స్ బాధితులు, ట్రాన్స్ జెండర్లు, ఆదివాసీలు, సంచార జాతులు, ఆర్థికంగా వెనుకబడినవర్గాలు, దివ్యాంగుల సంక్షేమంపై ఆగ్రా సదస్సులో ప్రధాన చర్చ జరగ్గా.. ఆయా వర్గాలకు తెలంగాణలో అమలవుతున్న పథకాలను మంత్రి సీతక్క వివరించారు. దివ్యాంగులకు ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్పులు, ఆదర్శ వివాహాలకు రూ, లక్ష నగదు ప్రోత్సహాకాలు, దివ్యాంగుల స్వయం ఉపాధి కోసం రూ.50 వేల నుంచి రూ. 5 లక్షల వరకు ఆర్థిక సహకారం, రూ. 50 కోట్ల బడ్జెట్‌తో దివ్యాంగుల పరికారాలు, వాహనాల పంపిణీ, వృద్దులు, వికలాంగుల కోసం ప్రత్యేక హస్టల్లు, ప్రత్యేక హెల్ప్‌లైన్, నైపుణ్య శిక్షణ కేంద్రాలు, వయోవృద్దుల ఫిర్యాదుల స్వీకరణ, విచారణ కోసం ప్రత్యేక యంత్రాంగం, ట్రాన్స్ జెండర్ల సంక్షేమం కోసం ప్రత్యేక బోర్డు, వారి ఉపాధి కోసం రెండు లక్షల వరకు ప్రత్యేక ప్యాకేజీ, స్కిల్ సెంటర్లు, ప్రత్యేక వైద్య సదుపాయాలతో పాటు ఆయా వర్గాలకు అందిస్తున్న చేయుత పెన్షన్ల వివరాలను మంత్రి సీతక్క ప్రస్తావించారు. తెలంగాణను డ్రగ్స్, గంజాయి రహిత రాష్ట్రంగా మార్చేందుకు తమ ప్రభుత్వం చేపట్టిన చర్యలను సీతక్క వివరించారు. మిషన్ పరివర్తన నినాదంతో పాఠశాలలు, కళాశాలలు, పని ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. విద్యా శాఖలో మాదక ద్రవ్యాల నిరోధక కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మత్తు పదార్థాల ప్రమాదాలపై ఇప్పటికే 10 లక్షల మంది యువతకు అవగాహన కల్పించినట్లు తెలిపారు.

## బీసీ కులగుణనపై హైకోర్టు కీలక ఆదేశాలు జారీ

తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 10 (తీన్మార్ న్యూస్): బీసీ కులగుణనపై తెలంగాణ హై కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. మూడు నెలల్లో కులగణన ప్రాసెస్ కంప్లీట్ చేసి నివేదిక సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హై కోర్టు ఆదేశించింది. కాగా, రాష్ట్రంలో బీసీ కులగణన చేపట్టాలంటూ బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ హై కోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను మంగళవారం చీఫ్ జస్టిస్ బెంచ్ విచారణ చేపట్టగా పిటిషనర్ తరపున నాగుల అడ్వకేట్ శ్రీనివాస్ యాదవ్ వాదనలు వినిపించారు. అనంతరం మూడు నెలల్లో బీసీ కుల గణన చేసి నివేదిక సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ ఈ పిటిషన్‌పై విచారణను ముగించింది హైకోర్టు. కాగా, రాష్ట్రంలో బీసీ కుల గణన చేపట్టేందుకు ప్రభుత్వం సైతం కసరత్తు చేస్తోంది. బీసీ కుల గణన తర్వాతే లోకల్ బాడీ ఎలక్షన్స్‌కు పోవాలని భావిస్తోన్న సర్కార్. ఇందుకు అనుగుణంగా ఇటీవల స్టేట్ బీసీ కమిషన్ నూతన చైర్మన్, సభ్యులను అపాయింట్ చేసింది. కుల గణన పూర్తి అయిన తర్వాతే స్థానిక సంస్థ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోన్న తరుణంలో మూడు నెలల్లో క్యాస్ట్ సెన్సెస్ కంప్లీట్ చేయాలని హై కోర్టు ఆదేశించడం గమనార్హం.

## ఇంటర్ ఫస్ట్ ఇయర్ అడ్మిషన్ల గడువు మరోసారి పొడిగింపు

### ఈ మేరకు ఇంటర్ బోర్డు కార్యాలయం ప్రకటన విడుదల




తెలంగాణ బ్యూరో, సెప్టెంబర్ 10 (తీన్మార్ న్యూస్): భారీ వర్షాల కారణంగా తెలంగాణ ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ అడ్మిషన్ల గడువు మరోసారి పెంచింది. ఈ మేరకు నాంపల్లి ఇంటర్ బోర్డు కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. తెలంగాణలో గవర్నమెంట్, ప్రైవేట్, సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వేల్ఫేర్ సహా ఇతర జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ 2024-25 విద్యా సంవత్సరానికి గాను మొదటి సంవత్సరం అడ్మిషన్ల గడువు తేదీని ఈ నెల 15 వరకు పొడిగిస్తున్నట్లు తెలిపింది. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పింది. దీంతో సెప్టెంబర్ 15 తేదీ వరకు ఫస్ట్ ఇయర్ అడ్మిషన్లు తీసుకోవాలని జూనియర్ కాళాశాలల ప్రిన్సిపాళ్లకు సూచించింది. అలాగే విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అడ్మిషన్లకు సంబంధించిన వివరాలను acadtgble.cgg.gov.in లేదా TGBIE అధికారిక వెబ్ సైట్ లో చూడాలని వివరించింది. కాగా పలు కారణాలతో ఇదివరకే రెండు సార్లు గడువు పెంచిన ఇంటర్ బోర్డు భారీ వర్షాల కారణంగా మరోసారి పెంచింది.

## రాష్ట్రంలో కేంద్ర 16వ ఆర్థిక సంఘం పర్యటన

హైదరాబాద్, సెప్టెంబర్ 10 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో కేంద్ర 16వ ఆర్థిక సంఘం పర్యటన జరుగుతుంది. ఇందులో భాగంగా సీఎం రేంవత్ రెడ్డి, మంత్రులతో ఫైనాన్స్ కమిషన్ తో మంగళవారం భేటీ అయ్యారు. రాష్ట్రం ఆర్థిక వ్యవస్థపై ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్ అర్వింద్ పణగారియా మీడియాతో మాట్లాడారు. అర్బన్ డెవలప్మెంట్ పై తెలంగాణ ఫోకస్ చేయడం అభినందనీయమన్నారు ఆయన. అర్వింద్ పణగారియా పర్యటనలో భాగంగా తెలంగాణ వారికి ఆరో రాష్ట్రమన్నారు. రాష్ట్ర ప్రభుత్వంతో చాలా పారదర్శకంగా చర్చలు జరుగుతున్నాయని చెప్పారు. ఆయన తెలంగాణలో ఉన్న భవిష్యత్ ప్రణాళికలు ఫైనాన్స్ కమిషన్ ను ఆకర్శించిందన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమిషన్ ను కోరారు. డిజాస్టర్ మేనేజ్మెంట్ నిధులపై రాష్ట్రం ప్రభుత్వం నుంచి వినతులు వచ్చాయన్నారు. కేంద్రం నుంచి రాష్ట్రవాటా నిధుల కేటాయింపుపై దృష్టి సారించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే వినతుల్లో ప్రజలకు ఉపయోగపడే పాలసీలను కేంద్రానికి సిఫార్సు చేస్తామన్నారు. రాష్ట్ర అవసరాలను కమిషన్ దృష్టికి తీసుకెళ్లామని ఆర్థిక శాఖ మంత్రి భట్టీ విక్రమార్క అన్నారు. రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వ పథకాలను రూపొందించాలని కమిషన్ కు సూచించారు. ప్రత్యేక నిధులు రాష్ట్రానికి ఇవ్వాలని, తెలంగాణ ఆర్థికాభివృద్ధికి సహకరించాలని కమిషన్ ను కోరామన్నారు ఆర్థిక మంత్రి భట్టీ.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో మరో ఘనత

మొదటి పేజీ తరువాయి

ఆరోగ్య శాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు కేంద్ర ఆరోగ్య శాఖ రాష్ట్ర ప్రభుత్వానికి ఓ లేఖ రాసింది. 2024 - 25 అకాడమిక్ ఇయర్ కోసం రాష్ట్ర ప్రభుత్వం 8 కాలేజీలను అప్లయ్ చేయగా, గత కొన్ని రోజులు క్రిందట కేవలం నాలుగు కాలేజీలకు మాత్రమే అనుమతులు వచ్చాయి. ములుగు, నర్సంపేట్, గద్వాల, నారాయణపేట్ కాలేజీలకు ఎన్ఎంసీ గ్రీన్ సిగ్నల్ ఇవ్వగా, యాదాద్రి భువనగిరి, మహేశ్వరం, కుత్బుల్లాపూర్, మెదక్ కాలేజీలకు అనుమతులు పెండింగ్‌లో పెట్టారు. దీంతో ఆయా కాలేజీల పర్మిషన్ల కోసం హెల్త్ మినిస్టర్ దామోదర రాజనర్సింహ కేంద్ర ప్రభుత్వంతో ప్రత్యేకంగా మాట్లాడారు. నేరుగా హెల్త్ సెక్రటరీని డిస్కషన్స్ కోసం ఢిల్లీకి పంపించారు. దీంతో పెండింగ్‌లోని కాలేజీలకు అనుమతులు ఇస్తున్నట్లు మంగళవారం కేంద్రం నుంచి ఓ లేఖ వచ్చింది. దీంతో ఒక్కో కాలేజీలో 50 సీట్ల చొప్పున, 8 కాలేజీలు కలిపి 400 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులోకి రానున్నాయి.

## ఆధార్ తరహాలో రైతులకు ప్రత్యేక ఐడి కార్డులు

న్యూ ఢిల్లీ, సెప్టెంబర్ 10 (తీన్మార్ న్యూస్): రైతులకు ఆధార్ తరహాలో ప్రత్యేక ఐడి కార్డులు జారీ చేయాలని కేంద్రం నిర్ణయించింది. వ్యవసాయ రంగాన్ని డిజిటలైజ్ చేసే లక్ష్యంతో అక్టోబర్ నుంచి వీటిని జారీ చేయనుంది. దీనిని పైలట్ ప్రాజెక్టుగా ఇప్పటికే యూపీ, మహారాష్ట్రలో అమలు చేసింది. మరో 19 రాష్ట్రాలు కూడా ఇందుకు అంగీకరించాయని కేంద్రం వెల్లడించింది. ప్రభుత్వ స్కీమ్లు, కనీస మద్దతు ధరకు పంటల అమ్మకం, కిసాన్ క్రెడిట్ కార్డు వాడకంలో ఇది ఉపయోగపడుతుందని పేర్కొంది.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# సైబర్ నేరాలకు రోజుకు 14 కోట్లు మాయం..?

దేశంలో సైబర్ నేరాలు రోజు రోజుకి పెరిగిపోతున్నాయి. ఈ జీ మనీ కోసం కేటుగాళ్లు కాసుకొని కూర్చుంటున్నారు. ప్రతి ప్లాన్ కు వాళ్లదగ్గర వేరే ప్లాన్ రెడీగా ఉంది. సైబర్ నేరాలతో మనం ఎప్పుడు జాగ్రత్త గానే ఉండాలి. ఎవరో తెలీకుండా పిన్ నెంబర్స్ కాని డీటైల్స్ కాని ఇవ్వకూడదు. సైబర్ మోసాల ద్వారా నేరగాళ్లు రోజుకు సుమారు 14 కోట్ల రూపాయలను అమాయకుల నుంచి కొల్లగొడుతున్నారు. అంటే ఏడాదికి సుమారు రూ.5వేల కోట్లను వివిధ పద్ధతుల్లో దోచుకుంటున్నారు. అధికారిక లెక్కల ప్రకారం గత జనవరి నుంచి ఏప్రిల్ చివరి వరకు నాలుగు నెలల్లో రూ. 1,770 కోట్లను సైబర్ నేరగాళ్లు దోచుకున్నారు. గడిచిన ఐదేండ్లలో, ఈ ఏడాది ఏప్రిల్ చివరి నాటికి సుమారు 40 లక్షల సైబర్ నేరాలు నమోదయ్యాయి. హైదరాబాద్‌కు చెందిన ఓ బాధితుడు రూ. 8.6 కోట్లు మోసపోయిన సంఘటన మరువక ముందే హైదరాబాద్‌లో మరో భారీ మోసం బయటపడింది. సైబర్ నేరస్థులు ఓ వృద్ధుడి నుంచి ఏకం గా రూ. 13.26 కోట్లను కొల్లగొట్టారు. ఆన్‌లైన్ స్టాక్ బ్రోకింగ్ చిట్కాల పేరిట వచ్చిన మెసేజ్ నమ్మి పెట్టుబడి పెట్టి చివరకు మోసపోయాడు. షేర్లలో పెట్టుబడికి మొదట లాభాలు చూపించిన మోసగాళ్లు. వాటిని ఉపసంహరించుకోడానికి అవకాశం కల్పించారు. బాధితుడు సైబర్ నేరస్థులను పూర్తిగా నమ్మి ఏకంగా రూ. 13.26 కోట్లను బదిలీ చేశాడు. ఆ తరువాత ఈ మోసాన్ని గ్రహించాడు. ఇదంతా కొంతమంది వ్యక్తుల కుమ్మక్కుతో ఒక నెట్‌వర్క్‌లా జరిగింది. యూపీఐ మోసాలతో ఇప్పటి వరకు రూ. 4 కోట్లు కొల్లగొట్టిన రాజస్థాన్ సైబర్ కేటుగాళ్లను పోలీసులు అరెస్ట్ చేశారు. ఇక వీళ్లంతా హైదరాబాద్ లో ముఠాగా ఏర్పడి బజాజ్ ఎలక్ట్రానిక్స్‌ను టార్గెట్ గా చేసుకొని మోసాలకు పాల్పడుతున్నట్లు తాజాగా సైబరాబాద్ డీసీపీ నరసింహ తెలిపారు. ఇకపోతే ఈ ముఠాలో మొత్తం 13 మంది నిందితులు ఉన్నారని, పైగా ఒక్కొక్కరి దగ్గర రూ. 1.72 లక్షల నగదు, 50 లక్షల విలువైన ఎలక్ట్రానిక్ వస్తువులు స్వాధీనం చేసుకున్నారు. మొదట ఏదైనా ఎలక్ట్రానిక్ వస్తువులను కొనుగోలు చేసేందుకు నగరంలో పలు షోరూంలోకి వెళ్తున్నారు. ఇక అక్కడ విలువైన వస్తువులు కొనుగోలు చేశాక, యూపీఐ ద్వారా అమౌంట్ పే చేయడానికి బజాజ్ షోరూమ్ లో క్యూఆర్ కోడ్ ను వాళ్ల గ్యాంగ్ లో చాలా మందికి పంపుతూ ఆ అమౌంట్ ను రిటర్న్ తీసుకుంటున్నారు . ఈ క్రమంలోనే.. ఎలక్ట్రానిక్ వస్తువులు డెలివరీ అయ్యాక.. పొరపాటున వేరే ఖాతాకు ఖాతాకు డబ్బు బదిలీ చేశామంటూ తెలివిగా బ్యాంకుకు ఆశ్రయిస్తున్నారు. అలా చార్జ్ బ్యాక్ ఆప్షన్ ద్వారా తిరిగి డబ్బు పొందుతూ మోసాలకు పాల్పడుతున్నారు. యూపీఐ నుంచి డబ్బు రిటర్న్ రాగానే ...కొన్న కొత్త వస్తువును అమ్మేసి డబ్బు చేసుకుంటున్నారు. ఇలా గత రెండు నెలలుగా ఈ ముఠా 1,125 యూపీఐ ట్రాన్సాక్షన్స్ చేశారన్నారు. అయితే ఎంత జాగ్రత్త గా ఉన్నా..ఇలాంటి టెక్నికల్ మోసాలను ఆపలేకపోతున్నామంటున్నారు అధికారులు. అసోంలో భారీ ఆర్థిక కుంభకోణం జరిగింది. దిబ్రూఘర్‌కు చెందిన ఇద్దరు స్నేహితులు జల్సాలకు బానిసై ఈజీగా డబ్బు సంపాదించుకోడానికి అడ్డదారులు తొక్కారు. ట్రేడింగ్ స్కాం చేయాలని పథకం పన్నారు. 60 రోజుల్లోగా తమ పెట్టుబడులపై 30శాతం రాబడికి హామీ ఇస్తూ పెట్టుబడిదారులను ప్రలోభపెట్టారు. అసోం, అరుణాచల్‌ప్రదేశ్‌ల్లోని ప్రజల నుంచి రూ. 2,200 కోట్లు కాజేశారు. ఈ డబ్బుతో ఫార్మాస్యూటికల్స్, ప్రొడక్షన్, కన్‌స్ట్రక్షన్ కంపెనీల్లో ఒకరు పెట్టుబడి పెట్టగా, మరొకరు అస్సామీ సినిమాల్లో పెట్టుబడి పెట్టి విలాసవంతమైన జీవితాలను గడిపారుచివరకు పోలీస్‌లకు చిక్కారు. ఇలాంటి సైబర్ నేరాలు దేశవ్యాప్తంగా ఎక్కడో ఒకచోట బయటపడుతున్నాయి. ఇప్పుడు ప్రతి ఒక్కరికీ మొబైల్ ఫోన్ అందుబాటులోకి రావడంతో సోషల్ మీడియాను ఆసరా చేసుకుని సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. ఇంటర్నెట్‌లో ముఖ్యమంత్రులు, మంత్రు లు, ప్రముఖుల పేర్లతో నకిలీ ఖాతాలు సృష్టించి డబ్బులు గుంజుతున్నారు. చాలావరకు ఈ నేరాలు సామాజిక మాధ్యమాల ద్వారానే జరుగుతుంటాయి. సోషల్ మీడియాలో ఏర్పడిన పరిచయాలు, కొన్ని ప్రకటనల ద్వారా మోసాలకు పాల్పడుతున్నారు. సులువుగా తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు ఆర్జించవచ్చన్న దురాశే ఈ నేరాలకు దారి తీస్తోంది. సాధారణంగా మనకు తెలియని విషయం ఏదైనా ఉందంటే దానిపై ఆసక్తితో తెలిసిన వారి సూచనలు తీసుకుంటాం. ముఖ్యంగా పెట్టుబడి వంటి ఆర్థిక సంబంధిత విషయాలైతే కచ్చితంగా అనుభవం ఉన్న వారి సలహాలు తీసుకుంటాం. ఈ పరిస్థితినే సైబర్ నేరగాళ్లు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. మనకు పెట్టుబడుల్లో సాయం చేస్తున్నట్టు నటించి మన సొమ్ము కాజేస్తున్నారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా ఉచిత స్టాక్ చిట్కాలు, సలహాలపై ప్రకటనలు విడుదల చేసి పెట్టుబడిదారులను ఆకర్షిస్తుంటారు. వివిధ క్లయింట్లు సంపాదించిన లాభాల తాలూకు నకిలీ స్క్రీన్ షాట్‌లను విడుదల చేసి నమ్మిస్తుంటారు. పెట్టుబడిదారులు పెట్టుబడి పెట్టడానికి ఆకర్షితులైతే ఆపరేటర్లు మొదట్లో డబ్బును మోసపూరిత వ్యక్తి తాలూకు బ్యాంకు ఖాతాకు బదిలీ చేస్తారు. ఈ విధంగా నమ్మించి తమ ప్రీమియం, వీఐపీ ఛానెళ్లకు సభ్యత్వాన్ని పొందాలని ఒత్తిడి చేస్తారు. తద్వారా మరిన్ని ఎక్కువ లాభాలు వస్తాయని హామీ ఇస్తుంటారు. బాధితులు ఒకసారి ప్రలోభాలకు గురైన తరువాత వారి బ్యాంకు ఖాతాల్లోకి పెద్ద మొత్తంలో నిధులను బదిలీ చేయాలని అడుగుతుంటారు. వెబ్‌సైట్‌లో ప్రదర్శించే నకిలీ లాభాలను ఉపసంహరించుకోడానికి పెట్టుబడిదారులు ప్రయత్నించినప్పుడు, ఉపసంహరణ ఎంపిక బ్లాక్ చేయడంతో వారు షాక్‌కు గురవుతారు. ఎంపికను అన్‌బ్లాక్ చేయడానికి స్కామ్‌స్టర్లు పన్నులు, పెనాల్టీలతో సహా వివిధ కారణాలను పేర్కొంటూ తదుపరి డబ్బు బదిలీ చేయాలని ఒత్తిడి చేస్తారు. భారీగా మొత్తాన్ని సేకరించిన తరువాత స్కామ్‌స్టర్లు అజ్ఞాతంలోకి వెళ్లిపోతుంటారు. సైబర్ నేరగాళ్లు బెదిరింపులు కూడా చేస్తుంటారు. మనీలాండరింగ్ కేసుకు సంబంధించి మీ బ్యాంకు ఖాతాలో సొమ్ము జమ అయిందని, ఎఫ్‌ఐఆర్ కూడా నమోదైందని, వాట్సాప్‌లో హెచ్చరికలు జారీ చేస్తుంటారు. ఆ నేరంతో తనకెలాంటి సంబంధం లేదని చెప్పినా వినకుండా అదే పనిగా బెదిరిస్తుంటారు.

# పరిశుభ్రత వైపు అడుగులు

♦ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి

జవహర్ నగర్, సెప్టెంబర్ 10 (తీన్మార్ న్యూస్): పరిశుభ్రతతో ప్రాణాలను కాపాడుకుందామని, సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పరిశుభ్రంగా ఉంచుకోవాలని జవహర్నగర్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. అంటువ్యాధులు ప్రబలకుండా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జవహర్నగర్ కార్పొరేషన్ కార్యాలయంలో మంగళవారం తెలంగాణ సంస్కృతిక సారథి కళాకారుల ఆధ్వర్యంలో ఆటాపాట కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి హాజరై మాట్లాడుతూ స్వచ్ఛత వైపు ప్రతి ఒక్కరు ఒక అడుగు ముందుకు వేయాలని, ఇంటి చుట్టు పరిసరాలను శుభ్రపరచుకోవాలని, ఈగలు, దోమల వ్యాపించకుండా పిచ్చిమొక్కలను తొలగిస్తామని అన్నారు. పరిశు



భ్రతతే శ్రీరామరక్షా అని, అంటువ్యాధులు ప్రబలకుండా ముందుస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ నగేష్, శ్రీనివాస్రెడ్డి, శ్రీదేవి, శ్రీధర్రెడ్డి, నరేందర్రెడ్డి, మున్సిపల్ సిబ్బంది, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి అవార్డ్ గ్రహీతకు సన్మానం



♦ పలుసా శంకర్ గౌడ్ కు ఘన సన్మానం

వనపర్తి నియోజకవర్గం, సెప్టెంబర్ 10 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర స్థాయిలో, ఉత్తమ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా, ఇటీవల అవార్డ్ ను అందుకున్న పలుస శంకర్ గౌడ్ ను పెబ్బేరు మండలం కంచిరావుపల్లి జడ్పీ హై స్కూల్ ఉపాద్యాయులు ఘనంగా సన్మానించారు. వనపర్తి జిల్లానుంచి రాష్ట్ర స్థాయిలో అవార్డ్ ను అందుకున్న ఏకైక వ్యక్తి శంకర్ గౌడ్ అని, మూడు దశాబ్దాలకు పైగా విద్యాశాఖకు ఆయన చేస్తున్న సేవలు అమూల్యమైనవని వారు కొనియాడారు. ఈనాటి కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సరస్వతి, ఉపాధ్యాయుల నారాయణరెడ్డి, శ్రీదేవి, వెంకటేశ్వర్లు, రాజు, శ్రీనివాస్ గౌడ్, రాజేష్, అనురాధ, బైరోజు చంద్ర శేఖర్, భాస్కర్, శేఖర్, సాయిరేణు, కృష్ణవేణి, ఫాతిమా, శైలజ, కృష్ణ చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# లోక్ అదాలత్లో పెద్ద ఎత్తున కేసుల పరిష్కారం చేయాలి

- రాజి మార్గమే రాజా మార్గం అనే నినాదాన్ని ప్రజల్లో నింపాలి
- జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. నారాయణ బాబు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, సెప్టెంబర్ 10 (తీన్మార్ న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సెప్టెంబర్ ఇరవై ఎనిమిదవ తారీఖున నిర్వహించబోయే జాతీయ లోక్ అదాలత్లో పెద్ద ఎత్తున కేసులను పరిష్కారం చేయడానికి కృషి చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. నారాయణ బాబు గారు పోలీసు అధికారులకు సూచనలు చేశారు. పోలీసు అధికారులతో మంగళవారం సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా





జడ్జి గారు మాట్లాడుతూ ప్రజల్లో ద్వేష భావాలను తగ్గించి కేసుల్లో రాజీ మార్గాన్ని అలవాటు చేయాలని అన్నారు. రాజి మార్గమే రాజా మార్గం అని ప్రజల్లో నింపాలని, దాంతో విలువైన సమయం, డబ్బు దుర్వినియోగం కాదని అన్నారు. చిన్న చిన్న సమస్యలను పెద్దవి చేసుకొని పంతాలకు పోయి కేసుల్లో ఇరికితే పోలిసు స్టేషన్లు, కోర్టులకు ఎక్కితే నష్టమే తప్ప లాభం ఉండదని జడ్జి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి మరియు న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కే. జయరాం రెడ్డి, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్. రామచంద్రా రావు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి అఖిల, పోలీస్ అధికారులు, ఎక్సయిజ్ సూపరింటెండెంట్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్, కోర్టు కాన్స్టేబుల్ లు, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భూపాలపట్నం చతిస్గడ్ వెళ్లే వాహనదారులుకు దారి మళ్లింపు




- జిల్లా ఎస్ పి డా. శబరిష్ ఐపిఎస్

ములుగు జిల్లా, సెప్టెంబర్ 10 (తీన్మార్ న్యూస్): గత కొద్దీ రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ములుగు జిల్లా పేరూరు సమీపంలో గల టేకులగూడెం వద్ద %చీం% 163 జాతీయ రహదారి మీదుగా రేగు మాకు వాగు ఉధృతంగా ప్రవహిస్తున్నందున వాహనాల రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేయడం జరిగిందని, ప్రత్యామ్నాయంగా హైదరాబాద్ వరంగల్ మీదుగా భూపాలపట్నం వెళ్లేవారు గూడెప్పాడ్ క్రాస్ వద్ద ఎడమకు తిరిగి భూపాలపల్లి మహదేవ్పూర్ కాటారం మీదుగా భూపాలపట్నం చతిస్గడ్ వెళ్లవలసిందిగా తెలియజేశారు. ఇప్పటికే ములుగు దగ్గరలో చేరుకున్న వారు జంగాలపల్లి వెంకటాపూర్ వెళ్తుర్లపల్లి భూపాలపల్లి మీదుగా భూపాలపట్నం చతిస్గడ్ వెళ్లవలసిందిగా ఎస్పీ తెలియజేశారు.

# భారీ వర్షాలకు నేల కూలిన ఇల్లు

• బాధితులను పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ నాగజ్యోతి

ములుగు జిల్లా, సెప్టెంబర్ 10 (తీన్మార్ న్యూస్): ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా తాడ్వాయి మండలం కాటాపూర్ గ్రామానికి చెందిన షేక్ అక్బర్ పెంకుటిల్లు పూర్తిగా నెలమట్టం అవడంతో నిలువ నీడలేని పరిస్థితుల్లో ఉన్నారు స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ములుగు నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ జడ్పీ చైర్పర్సన్ బడే నాగజ్యోతి మంగళవారం బాధిత కుటుంబం వద్దకు వెళ్లి ఆ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించి బాధితులకు భరోసా ఇచ్చారు. అదే విధంగా కాటాపూర్ గ్రామంలో ఇటీవల మరణించిన గుండు సీతమ్మ కుటుంబాన్ని పరామర్శించి వారికి కూడా ఆర్థిక సహాయం అందించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదా కుటుంబం ఇల్లు కూలిపోవడంతో ఉ ఒడడానికి గూడు లేక నిరసశ్రాయులు అయ్యారని ప్రభుత్వం వెంటనే స్పందించి వారికీ తక్షణ సహాయం అందించాలని బిఆర్ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం అన్నారు ప్రభుత్వం ఎలక్షన్ లో మాట ఇచ్చినట్టుగా వెంటనే ఇందిరమ్మ ఇల్లు కేటాయించి 5లక్షల రూ. లు అందించి బాధితులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో



పిఏసీఎస్ వైస్ చైర్మన్ ఇందారపు లాలయ్య, మాజీ మండల అధ్యక్షులు నూశెట్టి రమేష్, మాజీ జడ్పీటీసీ రామసహాయం శ్రీనివాస్ రెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షులు గండు బిక్షపతి, గ్రామకమిటి అధ్యక్షులు రంగు సత్యనారాయణ, సీనియర్ నాయకులు ఎట్టి జగదీష్ మండలం యూత్ అధ్యక్షులు కోట సురేష్ సీనియర్ నాయకులు లచ్చినర్సు ముత్తి రామారావు, మాజీ సర్పంచ్ వట్టం సావిత్రి బాలరాజు, ఎలాబోయిన నాగేశ్వర్రావు, బందెల సారయ్య, అట్టం ముత్తయ్య, లంజపెల్లి వెంకటేష్, అర్రెమ్ కృష్ణ, పాయం సమ్మయ్య, ఈర్ప విజయ, బైరి శ్రీలక్ష్మి, మర్రి మానస, మర్రి సడవలి సాయిరి దేవి సాయనపెల్లి బాబు, బొబ్బిలి లక్ష్మి, సోషల్ మీడియా ఇంచార్జ్ బందెల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# వరికి తెగుళ్లు.. నివారణకు సూచనలు చేసిన ఏఓ



నిజాంసాగర్: మహమ్మద్ నగర్ మండలంలోని గున్కూల్ గ్రామంలో వరి పొలాలను మండల వ్యవసాయ అధికారి అమర్ ప్రసాద్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు వరి పంటలో కాండం తొలుచు పురుగు, పొట్ట కుళ్ళు తెగులు మరియు బ్యాక్టీరియా ఎండాకు తెగుళ్ళు ఉధృతంగా వ్యాప్తి చెందడం గమనించడం జరిగింది అని ఆయన అన్నారు. ఈ చీడలు మరియు తెగుళ్లను అరికట్టడానికి రైతులకు పలు సూచనలు చేయడం జరిగింది అని కాండం తొలుచు పురుగు నివారణకు కార్టాప్ హైడ్రోక్లోరైడ్ ఎకరానికి 400 గ్రాములు లేదా క్లోరాంట్రానిలిప్రోల్ ఎకరానికి 60 మి.లీ. పిచికారి చేయాలని, పొట్ట కుళ్ళు తెగులు నివారణకు ప్రాపికొనజోల్ ఎకరానికి 200 గ్రాములు పిచికారి చేయాలని మరియు బ్యాక్టీరియా ఎండాకు తెగులు నివారణకు స్ట్రెప్టోమైసిన్ సల్ఫేట్ మందును ఎకరానికి 50 గ్రాములు పిచికారి చేయాలని రైతులకు సూచించడం జరిగింది అని ఆయన అన్నారు. వరి పంటలో చీడపీడలు మరియు తెగుళ్ల వ్యాప్తి కనపడినప్పుడు యూరియా వాడకాన్ని తగ్గించుకోవాలని పై పాటుగా రసాయనక ఎరువులను వాడరాదని రైతులకు సూచించడం జరిగింది అని అన్నారు. ఈ క్షేత్ర సందర్శనలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ చిత్ర పటానికి కలెక్టర్ నివాళ్లు

మహబూబాబాద్ జిల్లా, సెప్టెంబర్ 10 (తీన్మార్ న్యూస్): మంగళవారం కలెక్టరేట్లో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీర నారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన, ఈ కార్యక్రమంలో పాల్గొన్న సంఘం నాయకులు చాకలి ఐలమ్మ గురించి మాట్లాడారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం స్పూర్తిదాయకమని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రజాస్వామిక పోరాటానికి స్పూర్తినిచ్చిన ఐలమ్మ సేవలను, ఆమె ధైర్యసాహసాలను గుర్తుచేశారు. మహిళా చైతన్యానికి, సాధికారతకు, వెనుకబడిన వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీక చాకలి ఐలమ్మ గారని అభివర్ణించారు. అనాడు నిరంకుశ నిజాం రజాకార్లను, దేశ్ ముఖులకు వ్యతిరేకంగా పోరాడిన యోధురాలు చాకలి ఐలమ్మ పోరాట స్పూర్తి మనందరికి ఆదర్శమనీ తెలిపారు.



అనంతరం మున్సిపల్ పరిధిలో చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని, మంజూరైన ధోబి ఘాట్ పనులు వెంటనే పూర్తి చేయాలని, సంఘం నాయకులు కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి, గోపాల్ మాచర్ల ఉప్పలయ్య, శ్రీనివాస్, పాక వెంకన్న, లక్ష్మీనారాయణ, డి.వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# వీరనారీ చాకలి ఐలమ్మ విగ్రహానికి డా బండా ప్రకాష్ ఘన నివాళ్లు

హన్మకొండ జిల్లా, సెప్టెంబర్ 10 (తీన్మార్ న్యూస్తె): తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు,నేటి తరానికి స్పూర్తినీయురాలు, బహుజన వర్గాల కు పోరు బాటను చూపిన మార్గదర్శిని చిట్యాల ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమే త్యాగాలను, పోరాటస్పూర్తిని స్మరించుంటూ హనుమకొండ హంటర్ రోడ్ లో ఆవిడ విగ్రహానికి పూల మాల వేసి నివాళులార్పించిన తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు శాసన మండలి ఉప సభాపతి డా బండా ప్రకాష్ ముదిరాజ్ మాట్లాడుతూ మన హక్కుల సాధన కోసం న్యాయస్థానాల్లో చట్టపరమైన పోరాటం చేసిన ప్రజాస్వామిక వాది, సబ్బండ వర్గాల ఆత్మగౌరవ ప్రతీక చిట్యాల ఐలమ్మ అని, మహిళా చైతన్యానికి ప్రతీకగా చిట్యాల ఐలమ్మ నిలిచారని వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పిస్తున్నానని ఆయన అన్నారు. అనంతరం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వినయభాస్కర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం హనుమకొండలో ఏర్పాటు చేసిన ఐలమ్మ వర్ధంతి కార్యక్రమానికి హాజరై ఆవిడ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించడం జరిగినది.



# మెడికల్ క్యాంపులను సందర్శించిన డిఎంహెచ్ఓ

ములుగు, సెప్టెంబర్ 10 (తీన్మార్ న్యూస్): గత ఎనిమిది (8) రోజుల నుండి జిల్లా వ్యాప్తంగా మెడికల్ క్యాంపులు, సీజనల్ వ్యాధులను అరికట్టడంలో, భాగంగా వైద్య ఆరోగ్యశాఖ నిర్వహిస్తున్నది. అందులో భాగంగా మంగళవారం వెంకటాపురం మండలంలో, పాపయ్యపల్లి గ్రామంలో, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య సందర్శించడం జరిగింది. వైద్య శిబిరానికి హాజరైన ప్రజలను ఉద్దేశించి, మాట్లాడుతూ కాలానుగుణంగా వచ్చే వ్యాధులు, మలేరియా, డెంగ్యూ ,చికెన్ గున్యా , వైరల్ ఆర్థరైటిస్, నిమోనియా మొదలగునవి, కావున ప్రజలందరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, నీటి నిల్వలో ఉండే తొట్టిలపై, గోలాల పై మూతలు పెట్టుకోవడం, ప్రతి మూడు నాలుగు రోజులకు ఒకసారి పడబోయడం దోమ తెరలు వాడడం వంటి జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా జ్వరాల బారిన పడకుండా ఉండగలమని డిఎంహెచ్ఓ అవగాహన కల్పించారు. మంగళవారం వైద్య శిబిరంలో ఓపి 56 మందిని పరీక్షించినట్లు, అందులో ముగ్గురు (3) జ్వరంతో బాధపడుతున్నట్లు రికార్డులో చూపించడం జరిగింది. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ .అప్పయ్యతో పాటు, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్. రణధీర్, డాక్టర్. శ్రీకాంత్, ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశలతో, గ్రామంలో దాదాపు 20 నుండి 30 ఇండ్లను, సందర్శించి నీటి నిల్వలో ఉన్న పాత్రలను లార్వా కొరకై పరిశీలించడం జరిగింది. అందులో ఒక నాలుగు (4) ఇండ్లలోనీ, పాత్రలందు లార్వ ఉన్నట్లు గమనించి, ఇంటి యజమానికి అవగాహన కల్పించడం జరిగింది. జిల్లాలో ఇప్పటివరకు వ్యాధులపై అవగాహన, వ్యాధులను అరికట్టుట, నిర్ధారణ చికిత్స చేయడం కొరకు విస్తృతంగా రెండవ(2) తారీకు నుండి జిల్లా వ్యాప్తంగా వైద్య శిబిరాలు



నిర్వహిస్తున్నమని డిఎంహెచ్ఓ తెలిపారు. ఇప్పటి వరకు 500 గ్రామాలకు గాను 320 గ్రామాలలో మరియు నివాసాలలో వైద్య శిబిరాలు నిర్వహించి ,15 వేల 937 మందికి పరీక్షలు చేయగా 1555 మంది జ్వరంతో బాధపడుతున్నట్లు గమనించడం జరిగింది. వీరిలో 426 మలేరియా టెస్టులు, 238 మందికి డెంగ్యూ టెస్టులు వైద్య శిబిరాలలో చేయడం జరిగింది. ఇప్పటివరకు అధికారికంగా రికార్డుల ప్రకారం 35 మంది డెంగ్యూ, 35 మంది మలేరియాగా నమోదు కావడం జరిగింది.

వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ అదే విధంగా గత రెండు రోజుల నుండి డెంగ్యూతో మరణాలు అనే వార్తలు పత్రికలలో ప్రచురించ బడుతున్నాయి. కావున పత్రిక మిత్రులందరికీ తెలియజేయునది, ఏ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో నైనా జ్వరంతో, చనిపోయినట్లు మీకు సమాచారం అందిన వెంటనే వాస్తవాలను తెలుసుకొని, అదే విధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంఘమిత్ర ఆరోగ్య కార్యకర్త స్వర్ణలత, మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధికారులు నిర్లక్ష్యం విడాలి

## ♦ ప్రజల అవసరాలకోసం బాధ్యతగా పని చేయాలి :ఎమ్మెల్యే రేవూరి

గీసుగొండ, సెప్టెంబర్ 10 (తీన్మార్ న్యూస్): అభివృద్ధి పనులతో పాటు ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం విడి ప్రజల అవసరాలకోసం తీసుకొనే నిర్ణయాలను సామాజిక బాధ్యతగా తీసుకొని పనిచేయాలని అధికారులను పరకాల ఎంఎల్ఏ శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి కోరారు. గీసుగొండ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం గ్రామ పంచాయతీ కార్యదర్శులు, స్పెషల్ ఆఫీసర్ లు, మండల పరిషత్ అధికారులతో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామాల వారీగా జరిగిన, జరగవలసిన అభివృద్ధి పనులపై ఆయా శాఖల వారీగా వివిధ అంశాలతో చర్చించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు స్పెషల్ ఆఫీసర్ల విధులు భాధ్యతలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. గత సమావేశాలలో తీసుకున్న నిర్ణయాల అమలులో అధికారుల నిర్లక్ష్యంపై ఎంఎల్ఏ మండిపడ్డారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి పనులతో పాటు ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం విడి ప్రజల అవసరాల





కోసం తీసుకొనే నిర్ణయాలను సామాజిక బాధ్యతగా తీసుకొని పనిచేయాలని కోరారు. గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న 29 విధులలో 17 విధులు గ్రామ కార్యదర్శులకు, స్పెషల్ ఆఫీసర్ లకు ఉన్నాయని తమ విధులను మరిచి నిర్లక్ష్యం వహిస్తున్న వారి పట్ల తాను కఠినంగా వ్యవహరించవలసి వస్తుందని హెచ్చరించారు. ప్రజలకు సేవ చేసే బాధ్యత ఉద్యోగుల సామాజిక బాధ్యత అని ఉద్యోగ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించినప్పుడే పనిచేసిన సంతృప్తి ఉంటుందని సూచించారు. ప్రజాపాల నుండి వచ్చిన దరఖాస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో ఖాళీగా ఉన్న అంగన్వాడి టీచర్, ఆయాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మహాలక్ష్మి గృహజ్యోతి పథకాలు పకడ్బందీగా అమలు చేయాలని, ప్రజల్లో ఏమైనా సందేహాలు ఉంటే సత్వరమే పరిష్కరించేలా కృషి చేయాలన్నారు. ప్రజలకు సేవ చేసి అసలైన అవకాశం అధికారులు ఉంటుందని అధికారులు తమ బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించి సంతృప్తి పొందాలని అన్నారు. రాజకీయాల కతీతంగా గ్రామాల అభివృద్దే లక్ష్యంగా తాను కృషి చేస్తానని అధికారులు ప్రజాప్రతినిధులు కలిసి పనిచేస్తే అభివృద్ధి సాధ్యమని అధికారులు నిర్లక్ష్యం వీడి అభివృద్ధిలో తనకు సహకరిం చాలని కోరారు.

# మేడారం జాతర అభివృద్ధి ప్రతిపాదనలను సిద్ధం చేయాలి

## ♦ జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ములుగు, సెప్టెంబర్ 10 (తీన్మార్ న్యూస్): మేడారం జాతర శాశ్వత అభివృద్ధి పనుల ప్రతిపాదనలను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ తన ఛాంబర్ లో అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సునీత లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ మాట్లాడుతూ మేడారం జాతర అభివృద్ధి పనుల ప్రతిపాదనలను త్వరితగతిన సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తుల కోసం ఏర్పాటు చేసే క్యూ లైన్ లలో త్రాగు నీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని , అదే విధంగా క్యూ లైన్ లో ఉండే భక్తులకు నిడ సౌకర్యం కూడా ఏర్పాటు చేయాలని, గద్దెల ప్రాంగణంలో నీరు నిల్వ ఉండకుండా, పారిశుద్ధ్య పనులు నిర్వహించాలని, ప్రభుత్వ సెలవులలో జాతరకు వచ్చే భక్తులకు అని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. అధికారులు ప్రణాళిక బద్దంగా సమయపాలన





పాటిస్తూ పనులు పూర్తి చేయాలని సూచించారు. అనంతరం మేడారం పూజారులు జిల్లా కలెక్టర్ ను, అదనపు కలెక్టర్ లను శాలువాతో సత్కరించి అమావార్ల బంగారం అందించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ కార్యనిర్వహణ అధికారి రాజేందర్, తాడ్వాయి మండల తహసిల్దార్ రవీందర్ , మేడారం పూజరులు, తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ పోరాటం విద్యార్థులకు స్ఫూర్తి

## డిఎస్ఏ ఆధ్వర్యంలో చిట్యాల ఐలమ్మకు నివాళి

హన్మకొండ, సెప్టెంబర్ 10 (తీన్మార్ న్యూస్): తెలంగాణ వీర వనిత తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మహిళా లోకానికి స్ఫూర్తి అయిన చిట్యాల ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా హనుమకొండ లోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజారెడ్డి గారు హాజరై మాట్లాడుతూ చిట్యాల ఐలమ్మ మహిళా లోకానికి స్ఫూర్తి అని, విద్యార్థులు ఆమె పోరాటాన్ని ఆదర్శంగా తీసుకొని పోరాడాలన్నారు. అలాగే ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రావణ్ మాట్లాడుతూ తెలంగాణ సాయిధ పోరాటంలో విసునూరు రామచంద్ర రెడ్డికి వ్యతిరేకంగా చిట్యాల ఐలమ్మ సాగించిన మహెూత్తర పోరాటం విద్యార్థినీవిద్యార్థులు ఆదర్శంగా తీసుకొని, భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో చిట్యాల ఐలమ్మది కీలక పాత్ర అని విద్యార్థులందరూ మహనీయుల చరిత్రను తెలుసుకొని చిట్యాల ఐలమ్మ ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు. అలాగే హనుమకొండ జిల్లా కన్వీనర్ ఉప్పుల శివ




మాట్లాడుతూ చిట్యాల ఐలమ్మని చాకలి కులానికి పరిమితం చేయవద్దని ఆమె యావత్తు తెలంగాణ ప్రజలందరికి కోసం పోరాడరని, వెట్టిచాకిరి వ్యతిరేకంగా పోరాడిందని, ఒక కులం కోసమో, మతం కోసమో పోరాడలేదని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వము చిట్యాల ఐమ్మని తెలంగాణ తల్లిగా అధికారికంగా ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులతో పాటు డిఎస్ఏ సంఘ నాయకులు అనిల్,ఫణిందర్, కళ, సుచెందర్, శరత్,శిరీష, భాను ప్రతాప్,కళ్యాణి, ప్రకాష్, చందన రమ్య అంజలి తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ ఆశయాలు సాధించాలి

## – ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్

హన్మకొండ కేయు, సెప్టెంబర్ 10 (తీన్మార్ న్యూస్): కాకతీయ విశ్వవిద్యాలయంలోని సెంట్రల్ లైబ్రరీ నందు ABSF యూనివర్సిటీ అధ్యక్షులు దూడపాక నరేందర్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 39వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ మాట్లాడుతూ తెలంగాణ తల్లి రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ. తెలంగాణ సాయుధ పోరాటంలో పోరాడి నిలిచిన చాకలి ఐలమ్మ. ఎంతో మంది యువతను సైతం కదిలించే శక్తి సామర్థ్యాలు కలిగిన ఒక సామాన్య మనిషి. తన యొక్క పోరాటం ఎంతోమందికి ఆదర్శంగా నిలిచింది ఈరోజు చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా చాకలి ఐలమ్మను గుర్తు తెచ్చుకోవడం ఎంతో స్ఫూర్తిదాయకమైన విషయం చాలా చాకలి ఐలమ్మ అంటే అందరిని సైతం కదిలించే ఒక పట్టు ఉన్న మనిషిగా మన అందరి గుండెల్లో నిలిచిపోతుంది.



తన కోసం మాత్రమే కాకుండా ఎందరి కోసమో పోరాడిన గొప్ప వ్యక్తిగా ఈరోజు మనం చాకలి ఐలమ్మను గుర్తు తెచ్చుకుంటున్నాము చాకలి ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకొని ప్రతిఒక్కరూ పోరాడాలని మంద నరేష్ అన్నారు ఈ కార్యక్రమంలో రమేష్, సురేఖ రామ్, తిలక్,రాజు, సురేష్, సతీష్,చైతన్య, చరణ్,తదితరులు మరియు యూనివర్సిటీ విద్యార్థులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పై ప్రభుత్వ విప్ అడ్లూరి ఫైర్

జగిత్యాల : –ధర్మపురి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మీడియా సమావేశం నిర్వహించారు. లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ నిన్న ప్రెస్ మిట్ పెట్టి అనేక అంశాల పైన సత్యదూరమైన ఆరోపణలు చేయడం జరిగింది. వాటిని మేము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. గతంలో కరోనా వైరస్ తో ప్రపంచం మొత్తం వణికిపోతుంటే బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో కనీసం అట్టి కరోనా వ్యాధిని ఆరోగ్య శ్రీ లో చేర్చలేదు. మన ప్రాంతానికి చెందిన ఎంతో మంది ప్రజలు కరోనా బారిన పడి వైద్యం కోసం హైదరాబాద్ వెళ్తే బెడ్స్ దొరకని పరిస్థితి ఉండేది,మన ప్రాంతానికి చెందిన ఎంతమంది కరోనా బాధితులను ఆదుకున్నా రో కొప్పుల ఈశ్వర్ చెప్పాలి. జ్వరాలు ప్రబలకుండా అధికారులు, గ్రామ గ్రామాన అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఎప్పటికప్పుడు నివేదికలను ప్రభుత్వంకి పంపించడం జరుగ ుతుంది. ధర్మపురి లోని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి సమస్యలు అడిగి తెలుసుకుంటున్నాను. మీలాగ కరోనా వస్తే ప్రజలను గాలికి వదిలేయలేదు, ధర్మపురిలో మాత శిశు ఆసుపత్రి పనులు 80% పూర్తి చేసి 20% పనులు పెండింగ్లో పెట్టారో సమాధానం చెప్పాలని అన్నారు.కొప్పుల ఈశ్వర్ మంత్రిగా ఉన్న సమయంలో ధర్మపురి లోని ప్రభుత్వ ఆసుపత్రికి చెందిన ఐసియు యూనిట్ కి సంబంధించిన వైద్య పరికరాలను గదిలో పెట్టీ తాళం వేయడం జరిగింది. రాష్ట్ర ఖజనాను మొత్తం ఖాళీ చేసి రాష్ట్రాన్ని మాకు అప్పగించినప్పటికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైద్య రంగంపై ప్రత్యేక దృష్టి పెట్టారు. జిల్లా కలెక్టర్ మాట్లాడి త్వరలోనే ధర్మపురిలో మెగా హెల్త్ క్యాంపును ఏర్పాటు చేస్తాం. గతంలో సంక్షేమ శాఖ మంత్రిగా ఉన్నావు కదా మరి ఎందుకు పెద్దపూర్ సంక్షేమ హాస్టల్ కి వెళ్ళలేదని ప్రశ్నించారు. ఎందుకు ధర్మపురి ప్రభుత్వ ఆసుపత్రిని అభివృద్ధి చేయలేక పోయారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఖమ్మం వరదల్లో నష్టపోయి ఆస్తినష్టం వాటిల్లిన ప్రతి ఒక్కరికీ 17,500 రూపాయల నష్ట పరిహారం ప్రకటించడం జరిగింది వర్ష కాలం కాబట్టి సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ ఆరోగ్య పరమైన జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు.

# రిజర్వ్ బ్యాంకు క్విజ్ ద్వారా 10 లక్షలు గెలుచుకునే అవకాశం

ములుగు, సెప్టెంబర్ 10 (తీన్మార్ న్యూస్): భారత రిజర్వ్ బ్యాంకు నిర్వహించే జాతీయ స్థాయి క్విజ్ పోటీలో పాల్గొని 10 లక్షల వరకు బహుమతి పొందే అవకాశం ఉందని ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొప్పుల మల్లేశం పేర్కొన్నారు. భారత రిజర్వ్ బ్యాంకు (RBI) ఏర్పడి 90 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భాన్ని పురస్కరించుకొని డిగ్రీ చదివే విద్యార్థులకు కళాశాల నుండి జాతీయ స్థాయి వరకు నిర్వహించే క్విజ్ పోటీలకు సంబంధించి విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడుతూ ఈ పోటీలో పాల్గొని ప్రథమ బహుమతిగా 10 లక్షలు, ద్వితీయ బహుమతిగా 8 లక్షలు, తృతీయ బహుమతిగా 6 లక్షలు గెలుచుకోవచ్చని తెలిపారు.

విద్యార్థుల్లో బ్యాంకింగ్ రంగం, భారత ఆర్థిక వ్యవస్థ మరియు సమకాలీన అంశాలపై అవగాహన కల్పించాలని ఉద్దేశంతో ఈ క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నారు. దీనికి ఎటువంటి ప్రవేశ రుసుము ఉండదు. కళాశాల నుండి అనేక మంది విద్యార్థులు ఈ క్విజ్ లో పాల్గొనటానికి ఆసక్తిని చూపుతున్నారని ప్రిన్సిపల్ పేర్కొన్నారు. ఈ క్విజ్ పోటీల కన్వీనర్, కళాశాల కెరీర్ గైడెన్స్ కన్వీనర్ డి. రాధిక ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ఈ క్విజ్ నాలుగు దశల్లో ఉంటుందని మొదటి దశలో ఆన్లైన్లో ఉంటుంది. ఇందులో ప్రతిభ చూపిన వారికి రాష్ట్రస్థాయిలో, తర్వాత జోనల్ స్థాయిలో అనంతరం జాతీయ స్థాయిలో పాల్గొనే అవకాశం






ఉంటుంది. ఈ క్విజ్ లో ఒక్కొక్క టీంలో ఇద్దరు చొప్పున పాల్గొనవచ్చు. ఒక కళాశాల నుండి ఎంత మంది విద్యార్థులైన పాల్గొనవచ్చు. కానీ వీరి వయసు 25 సంవత్సరాలకు మించకూడదు. ఇందుకై సెప్టెంబర్ 17వ తేదీ లోపు www.rbi90quiz.in వెబ్ సైట్ లో ఆన్లైన్లో తమ వివరాలను నమోదు చేసుకోవలసి ఉంటుంది. వీరు సెప్టెంబర్ 19 నుండి 21 మధ్య ఆన్లైన్లో నిర్వహించే ఫేజులో పాల్గొనవలసి ఉంటుంది. ఈ క్విజ్ లో జనరల్ నాలెడ్జ్, చరిత్ర, కరెంట్ అఫైర్స్, భారత ఆర్థిక వ్యవస్థ, సైన్స్ అండ్ టెక్నాలజీ వంటి అంశాలపై ప్రశ్నలు ఉంటాయి. ఈ అవగాహన సదస్సుకు కళాశాల అధ్యాపకులు డాక్టర్ బి బాలయ్య, డాక్టర్ ఎస్ కవిత, డాక్టర్ సిహెచ్ భాస్కర్, డాక్టర్ నాగమణి, డాక్టర్ జె సోమన్న, డాక్టర్ కే సరిత, బి శిరీష, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ ఉదయ్ శ్రీ, డాక్టర్ పి విజిత, డాక్టర్ బి జగదీష్, తేజు లత, రమేష్, టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అరు నెలల్లో కావలసిన హిమోగ్లోబిన్ ను అభివృద్ధి చేసుకోవచ్చు..

డిచ్ పల్లి: ఈ ఆరు నెలల్లో వారికి కావలసిన హిమోగ్లోబిన్ ను అభివృద్ధి చేసుకునే సమయం ఉంటుందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని వై శంకర్ అన్నారు. మంగళవారం ఇందల్ వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గన్నారం గ్రామ ఉప కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవాల కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల ఆరోగ్య విస్తరణ అధికారి వై.శంకర్ పాల్గొని మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, బాలింతలకు సరైన పౌష్టికాహారం అందించాలని సూచించారు. గర్భిణీ స్త్రీలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 12 వారాల లోపు నమోదు చేసుకున్న తర్వాత ప్రసవం అయ్యే లోపల ఆరు నెలల సమయం ఉంటుందని పేర్కొన్నారు. ఈ ఆరు నెలల్లో వారికి కావలసిన హిమోగ్లోబిన్ ను అభివృద్ధి చేసుకునే సమయం ఉంటుందని, ఈ ఆరు నెలల సమయంలో సరైన పౌష్టికాహారాన్ని తీసుకున్నట్లయితే అనగా ఐరన్ సమృద్ధిగా గల ఆకుకూరలు, కూరగాయలు, బెల్లం పల్లి పట్టీలు, మునగ ,ఆకు మురగకాడలు, కరివేపాకు, గోంగూర, బీట్రూట్, క్యారెట్, కోడిగుడ్లు, పాలు సమృద్ధిగా తీసుకున్నట్లయితే వాటిలో గల ఐరన్ తో హిమోగ్లోబిన్ అధికంగా ఏర్పడి గర్భిణీ స్త్రీ ప్రసవానికి కావలసిన రక్తం అభివృద్ధి




చెందుతుందని వివరించారు. ప్రసవానంతరం శిశువులకు ఇచ్చే పాలు అధికంగా కావాలంటే బాలింత ఎక్కువ మొత్తంలో పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ శోభా, ఆరోగ్య కార్యకర్తలు రేణుక, ఇందిరా, ఆనంద్, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ లో నేషనల్ హైవే రోడ్డు విస్తరణ పనులు

**– సమయం కావాలంటున్న ఇంటి యజమానులు**




హుస్నాబాద్ రూరల్ : నేషనల్ హైవే రోడ్డు నిర్మాణంలో భాగంగా హుస్నాబాద్ పట్టణంలో మంగళవారం మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్, తహసీల్దార్ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో 100 ఫిట్ల రోడ్డు పనులలో భాగంగా ఇండ్లను కూల్చారు. హుస్నాబాద్ పట్టణంలోని అర్ టి సి క్రాస్ రోడ్డు నుండి హన్మకొండ రోడ్డులో కూల్చివేత పనులు వేగవంతం చేశారు. ఇండ్లను కూల్చవద్దని ఇంటి యజమానులు జె సి బి కి అడ్డం వచ్చిన పోలీస్ లు ఏలాంటి ఆటంకం కలగకుండా చర్యలు చేపట్టారు. ఇంటి యజమానులకు రోడ్డుకు వచ్చే ఇండ్లను తొలగించాలని చెప్పిన తొలగించలేదని ,అందుకే రోడ్డు విస్తరణ పనులు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఇంటి యజమానులు ఎన్ని చెప్పిన కూల్చివేత పనులు నిలిపివేయలేదు. పనులను వేగవంతం చేసి రోడ్డు పనులు పూర్తిచేస్తామని అధికారులు తెలిపారు. అవకాశం ఇస్తే మేమే తొలగించుకుంటాం బతుకమ్మ, దసరా పండుగలు ఉన్న నేపథ్యంలో అవకాశం ఇస్తే స్వతహాగా మేమే సెట్ బ్యాక్ అవుతామని వ్యాపారస్తులు కోరుతున్నారు. కూల్చివేతల కారణంగా వ్యాపారం చేసుకునే మాకు ఇబ్బందులు ఎదుర్కొంటామని ఆవేదన వ్యక్తం చేశారు.

# ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య




కంఠేశ్వర్ : నిజామాబాద్ నగరంలోని 5వ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ వ్యక్తిని నమ్మించి తన ప్లాట్ ను కాజేయడంతో తీవ్ర మనస్తాపం చెందిన ఓ వ్యక్తి ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మ హత్య చేసుకున్నట్లు ఐదవ పోలీస్ స్టేషన్ ఎస్సై గంగాధర్ మంగళవారం తెలిపారు. ఐదవ పోలీస్ స్టేషన్ ఎస్ఐ గంగాధర్ తెలిపిన వివరాల ప్రకారం నాగారం లోనీ 80 క్వార్టర్స్ లోని నాగరాజు ఆయన భార్య మాధవి తాలూకు పెద్దమ్మకు సంతానం లేరు. ఆమెకు చెందిన భూమిని నాగరాజు గౌడ్(54) భార్య మాధవి కి ఇవ్వడానికి సిద్ధం అయింది. మాధవి పేరు మీద రిజిస్ట్రేషన్ చేయడానికి ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ మేరకు ఆ భూమి రిజిస్ట్రేషన్ పక్రియ చేయించాలని నాగారం కు చెందిన మల్లేష్ ను కోరాడు. స్నేహితుడే కావడంతో గుడ్డిగా నమ్మాడు. కానీ మల్లేష్ ఆ భూమిని మాధవి పేరు మీద కాకుండా ఇతర వ్యక్తుల పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించారు. విషయం తెలిసి నాగరాజు గౌడ్ గత పది రోజుల క్రితం రూరల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కానీ మల్లేష్ అక్కడి పోలీసులను మేనేజ్ చేయడంతో మనస్థాపానికి గురై సోమవారం రాత్రి ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మ హత్య చేసుకున్నట్లు తెలిపారు. భార్య మాధవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గంగాధర్ తెలిపారు.

# జిల్లాలోని అన్ని గ్రామాలలో సివిల్ రైట్స్ డే ప్రతీ మాసం నిర్వహించాలి

**– రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**



కామారెడ్డి : జిల్లాలోని అన్ని గ్రామాలలో సివిల్ రైట్స్ డే ప్రతీ మాసం నిర్వహించాలని రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. మంగళవారం రోజున ఐ డి ఒ సీ లోని సమావేశ మందిరంలో లాండ్ సర్వీసెస్, అట్రాసిటీ పైన కమిటీ సభ్యులతో కలిసి సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్, ఎస్పీ, జిల్లా అధికారులతో నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, గ్రామాల్లోని ప్రజలకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం పై ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రతీ మాసం చివరి రోజున సివిల్ రైట్స్ డే తప్పని సరిగా నిర్వహించాలని అన్నారు. జిల్లాలో జరిగిన ఎస్సీ,ఎస్టీ లపై జరుగుతున్న అట్రాసిటీ కేసులు, భూ సంబంధ కేసులు, సర్వీస్ మాటర్స్ లకు సంబంధించిన వాటిపై ఒక నెల లోపు పూర్తిచేసి నివేదికలు సమర్పించాలని తెలిపారు. రాష్ట్రం లోని అన్ని జిల్లాలకు కమిషన్ పర్యటిస్తున్నదని చెప్పారు. జిల్లా స్థాయి సమావేశ వివరాలను కమిషన్ కు తెలియపరచాలని పేర్కొన్నారు. కేసుల పూర్వాపరాలను పోలీసు అధికారులు పరిశీలించాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చే అర్జీ దారులను గౌరవించి సమస్యలను తెలుసుకోవాలని సూచించారు. గురుకులాలను అధికారులు పర్యవేక్షించాలని, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను పర్యవేక్షించాలన్నారు.

షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలకు సంబంధించిన వసతి గృహాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ ల రక్షణ కోసం కమిటీ పనిచేస్తున్నారని ఆయన వివరించారు. జిల్లాలో అంబేద్కర్ భవన నిర్మాణం కోసం చర్యలు చేపట్టాలని కలెక్టర్ కు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదైన వారికి నిబంధనల ప్రకారం పరిహారం అందిస్తున్నామని తెలిపారు. భూములకు సంబంధించిన కేసులు పరిశీలిస్తున్నామని చెప్పారు. ఎస్పీ సింధు శర్మ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు పోలీస్ శాఖ ద్వారా నమోదైన కేసుల వివరాలను వివరించారు. ఈ సందర్భంగా జిల్లాలో జరిగిన పలు కేసులకు సంబంధించి పలువురు జిల్లా స్థాయి కమిటీ సభ్యులు, వివిధ సంఘాల ప్రతినిధులు కమిషన్ దృష్టికి పలు సమస్యలు విన్నవించారు. కమీషన్ సభ్యురాలు నీలాబాయి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు చదువు కోవడం ద్వారా చట్టాలు తెలుసుకోవచ్చని అన్నారు. కమిషన్ సభ్యుడు లక్ష్మి నారాయణ మాట్లాడుతూ, నిజమైన అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని, సివిల్ రైట్స్ డే ప్రతీ మాసం నిర్వహించాలని అన్నారు. రాంబాబు నాయక్ మాట్లాడుతూ, షెడ్యూల్ కులాలు, తెగల సంక్షేమం కోసం కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని, న్యాయం కల్పించడమే ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ సంక్షేమ అధికారిని రజిత, ఆర్డీవోలు రంగనాథరావు, ప్రభాకర్, డీఎస్పీలు శ్రీనివాసులు, సత్యనారాయణ, నాగేశ్వరరావు, వివిధ సంఘాల నాయకులు, కమిటీ సభ్యులు, పలువురు సమావేశంలో పాల్గొన్నారు.

# బీసీల నిప్పు కనిక దేశాలి చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి



కంఠేశ్వర్ : సాయుధ పోరాట యోధురాలు, బీసీల నిప్పు కణిక, ధీశాలి చాకలీ ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా వినాయక నగర్లోని హనుమాన్ జంక్షన్ లో గల వీర నారి చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద ఘనంగా బిసి సంక్షేమ సంఘం నాయకులు మంగళవారం నివాళు లు అర్పించారు. బీసీలు తిరగబడితే దేన్నైనా సాధించవచ్చని ఐలమ్మ చరిత్రే నిదర్శనం అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బుస్స ఆంజనేయులు అన్నారు. ఇప్పటికైనా బీసీలు మేలుకొని తమను తాము పరిపాలించు కోవాలని బిసి సంక్షేమ సంఘం పిలుపునిచ్చింది. ఆ రోజు దేశ్ముఖ్ లను, రజాకార్లకు పరిగెత్తించిన ఐలమ్మ యొక్క తెగింపును వారసత్వంగా బీసీలు ఎంచుకుని ముందుకు సాగాలని బీసీ సంక్షేమ సంఘం పిలుపునిచ్చింది. ఒక్క వీరనారి కొన్ని వేల ఎకరాల భూమిని ప్రజలకు చెందే విధంగా చూడడం ఒక గొప్ప విషయం, తన నాలుగు ఎకరాల భూమిని కాపాడుకోవడమే కాకుండా వేల మందికి భూమి చెందే విధంగా చూసిన నాయకురాలు గొప్ప ధీశాలి చాకలి ఐలమ్మ. ఆమె చివరి శ్వాస వరకు కూడా బడుగు బలహీన వర్గాల కొరకు శ్రమించింది ఆమె బాటలో పయనించి బీసీలు తమ హక్కులను సాధించుకుంటారనిఈ సందర్భంలో చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో బుస్స ఆంజనేయులు, దర్శనం దేవందర్, కొయ్యాడ శంకర్, బాలన్న, బస్వరాజ్, భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సుల సంఖ్యలు పెంచాలి..

**– రద్దు చేసిన బస్సులను తిరిగి ప్రారంభించాలని సంతకాల సేకరణ**




డిచ్ పల్లి: ఆర్టీసీ బస్సుల సంఖ్యలు పెంచాలని, రద్దు చేసిన బస్సులను తిరిగి ప్రారంభించాలని కోరుతూ సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్లు) ఆధ్వర్యంలో మంగళవారం డిచ్ పల్లి మండల కేంద్రంలో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పిఓడబ్లు నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంధ్యారాణి మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి అధికారంలోకి రావడానికి, మహిళ లందరికీ ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పిస్తానని వాగ్దానం చేసి ఉచిత ప్రయాణం కల్పించినందుకు హర్షిస్తున్నామన్నారు. కానీ ఈ ఉచిత బస్ సౌకర్యాన్ని తొలగించే విధంగా ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఈ వెలుగులో గ్రామీణ ప్రాంతాల్లో బస్సుల సంఖ్యను తగ్గించారని, హైవే రోడ్లలో ఎక్స్ప్రెస్ బస్సుల సంఖ్యలను తగ్గించి సూపర్ లగ్జరీ బస్సుల సంఖ్యను పెంచారని వివరించారు. ఉచిత మహిళల బస్సు సౌకర్యాన్ని నీరుగార్చడానికి ఈ కుట్రలు జరుగుతున్నాయని దిన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. అంతకు ముందు మహిళలు ఎక్కడ చేతులు లేపితే అక్కడ బస్సులు ఆపే స్థితి నుంచి ఆర్టీసీ సిబ్బంది వీళ్లు ఉచిత ప్రయాణికులను అవహేళన చేసే విధంగా వ్యవరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రద్దు చేసిన బస్సులను తిరిగి ప్రారంభించాలని, స్కూల్ సమయానికి బస్సుల సంఖ్యను పెంచాలని, ఎక్స్ ప్రెస్ ను పెంచాలని, గ్రామీణ ప్రాంతాలకు బస్సుల సంఖ్య పెంచాలని రాష్ట్ర ఆర్టీసీ కార్పొరేషన్ ఎండికి సంతకాల సేకరణ చేసి పంపుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అముల్యా, లలిత, శాంత, విజయ, భూలక్ష్మి, రజియా, షబానా, సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

# బాన్సువాడలో ఉప ఎన్నికలు జరిగేనా..?

**– హైకోర్టు తీర్పు చర్చనీయాంశం మారింది**




బాన్సువాడ /నసురుల్లాబాద్: తెలంగాణ రాష్ట్రంలో వివిధ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేసి ఎమ్మెల్యేలుగా గెలిచి తరువాత కాంగ్రెస్లో చేరిన వారిపై అనర్హత వేటు పడితే ఉప ఎన్నికలు జరిగే అవకాశముందని, సోమవారం హైకోర్టు పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై 4వారాల్లో చర్యలు తీసుకోవాలని స్పీకర్కు ఆదేశించిన నేపథ్యంలో బాన్సువాడ నియోజకవర్గంలో రాజకీయాలు వేడెక్కాయి. హైకోర్టు తీర్పు బాన్సువాడ నియోజకవర్గంలో చర్చనీ అంశంగా మారింది. ఇంతకు బాన్సువాడలో ఉప ఎన్నికలు జరుగుతాయి అంటూ ఒకరికొకరు పలకరించుకుంటున్నారు. పార్టీ ఫిరాయింపు పై సీనియర్ నాయకులు కొందరు మాట్లాడుతూ హైకోర్టు తీర్పును పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు హైకోర్టు డివిజన్ బెంచ్లో సవాల్ చేసే అవకాశం ఉందని. ఒకవేళ డివిజన్ బెంచ్ సైతం సింగిల్ జడ్జీ ఇచ్చిన ఆదేశాలనే బలపరిస్తే.. ఎమ్మెల్యేలు 'సుప్రీం' తలుపు తట్టనున్నారని అన్నారు ఒకవేళ ఇదే జరిగితే ఇప్పట్లో తేలే అవకాశం లేదన్నారు. ముందుగా ప్రస్తుత అసెంబ్లీ స్పీకర్ ఏ నిర్ణయం తీసుకుంటారనేది రాజకీయ వర్గాలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయని అన్నారు. అసెంబ్లీ సభ్యులతో మాట్లాడిన తర్వాత తన నిర్ణయాన్ని స్పీకర్ హైకోర్టుకు తెలియజేసే అవకాశముంది. ఇదిలావుంటే బీఆర్ఎస్ నేతలు మాత్రం ఉప ఎన్నికలు తప్పవని హల్చల్ సృష్టిస్తుండటం ఏమిటో అర్థం కావడం లేదన్నారు. ఇది తుది తీర్పు కాదన్నారు. పార్టీ ఫిరాయింపులపై ఇప్పటికే హైకోర్టు రెండు భిన్నమైన తీర్పులనిచ్చిందన్నారు. బాన్సువాడ నియోజకవర్గంలో ఉప ఎన్నికలు జరిగే అవకాశం చాలా తక్కువ అని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. బాన్సువాడ నియోజకవర్గం లో ఉప ఎన్నికలు తథ్యం అంటూ టిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రచారం చేస్తుండగా, త్వరలో ఉప ఎన్నికలు నియోజకవర్గంలో వస్తున్నాయంటూ కాంగ్రెస్ పార్టీలో ఓ వర్గం ప్రచారం చేయడం కోసం మెరుపు.

# అంగన్వాడి కేంద్రాల్లో పోషణ అభియాన్ కార్యక్రమం



మద్నూర్: మద్నూర్ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అన్ని మండలాల పరిధిలోని అంగన్వాడీ టీచర్లకు మంగళవారం నాడు మద్నూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేకంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులో పోషణ అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిడిపిఓ కళావతి రాథోడ్ మాట్లాడుతూ.. అంగన్వాడి సెంటర్లలో పరిశుభ్రత నాణ్యత ప్రీస్కూల్ కార్యక్రమాలు ఆరోగ్యలక్ష్మి భోజనం అన్ని విషయాల పైన అంగన్వాడి టీచర్లకు అవగాహన కల్పించడం జరిగింది అదేవిధంగా పిల్లలకు అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగింది. దాంతోపాటు పోషణ ప్రతిజ్ఞ అలాగే ప్రీస్కూల్ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. అదేవిధంగా పోషణ మాసంలో భాగంగా అన్ని విధాల పోషకాహారాల గురించి అవగాహన కల్పించారు ప్రతి ఒక్కరూ గర్భిణీలు, బాలింతలు, పిల్లలు, కిశోర బాలికలు సరైన పోషకాహారం తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని నూతన విద్యా విధానంలో భాగంగా ప్రీస్కూల్ ఆటపాటలతో అవకాశాలను కల్పిస్తూ నేర్చుకునే విధంగా ప్రీస్కూల్ కిట్ మెటీరియల్ ను అందించడంతోపాటు అంగన్వాడి టీచర్లు ప్రీస్కూల్ విద్యను ఏ విధంగా పిల్లలకు నేర్పించాలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మద్నూర్ ఎంపీడీవో , స్పెషల్ ఆఫీసర్ , మద్నూర్ ప్రాజెక్టు పరిధిలోని సూపర్వైజర్స్, పోషణ అభియాన్ బ్లాక్ కోఆర్డినేటర్, అంగన్వాడి టీచర్లు, ఆయాలు పాల్గొనడం జరిగింది.

# టీయూ కి వెంటనే వీసీ నీ నియమించాలి..

**– ఇంజనీరింగ్ కోర్సులను తీసుకురావాలి..**

**– ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి కి వినతి..**




డిచ్ పల్లి: గత ఏడాదిన్నర నుండి యూనివర్సిటీలో రెగ్యులర్ వైస్ ఛాన్సలర్ లేకపోవడం వలన విద్యార్థుల అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, తెలంగాణ యూనివర్సిటీ లో ఇంజనీరింగ్ కోర్సులను ప్రవేశపెడితే జిల్లా విద్యార్థులకు, పక్కన ఉన్న జిల్లాల విద్యార్థులకు ఎంతో ఉపయోగపడు తుందని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ అన్నారు. మంగళవారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కలిసి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని పిడిఎస్ యూ అద్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ మాట్లాడుతూ గత ఏడాదిన్నర నుండి యూనివర్సిటీలో రెగ్యులర్ విసి లేకపోవడం వలన విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, మైగ్రేషన్ కాన్వకేషన్ మరియు మెమోలు అప్లై చేసుకున్న నెలలు గడిచిన ఇవ్వడం లేదని, దీనివలన విద్యార్థులు పై చదువులను, ఉద్యోగ అవకాశాలను కోల్పోతున్నారని , గర్ల్స్ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారికి నూతనంగా మరో హాస్టల్ ను తొందరగా నిర్మించాలని, రెగ్యులర్ పోస్టులు భర్తీ చేయక పోవడం వలన యూనివర్సిటీలో బోధన కుంటుపడి పోయిందని, ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, హెల్త్ సెంటర్లో ఇద్దరు ఏఎన్ఎంలతోనే కొనసాగిస్తున్నారని రోగమస్తే ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాల్సి వస్తుందని ఇందులో సిబ్బందిని వెంటనే భర్తీ చేయాలని కోరారు. తెలంగాణ యూనివర్సిటీ లో ఇంజనీరింగ్ కోర్సులను ప్రవేశపెడితే జిల్లా విద్యార్థులకు, పక్కన ఉన్న జిల్లాలకు చెందిన విద్యార్థులకు ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యూ నాయకులు ప్రిన్స్, దేవిక, వంశీ, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# జిహెచ్ఎంసి పరిధిలో ప్రజావాణి కి నేడు 126 ఆర్జీలు

**– ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం పై దృష్టి సారించాలి**

**: కమిషనర్ ఆమ్రపాలి కాట**

హైదరాబాద్: ప్రజావాణిలో వివిధ సమస్యల పై వచ్చిన దరఖాస్తుల పరిష్కారం పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి కాట అధికారులకు ఆదేశించారు.జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి వివిధ సమస్యల పరిష్కారానికి నగరం నలుమూలల నుండి ప్రజలు తరలి వచ్చారు. కమిషనర్ ఆమ్రపాలి కాట ప్రజల నుండి విజ్ఞప్తులను స్వీకరించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ఆయా విభాగాల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ఎప్పటి కప్పుడు పరిష్కరించాలని సూచించారు. ఏలాంటి జాప్యం లేకుండా సమస్యను పరిష్కరించి సంబంధిత అర్జీదారులకు తెలియజేయాలని, పరిష్కారం కానట్లయితే అందుకు గల కారణాలు తెలియజేయాలని సూచించారు.ఫోన్ ఇన్ ప్రోగ్రాం ద్వారా 7 విన్నపాలు రాగా సంబంధిత అధికారులకు పరిష్కారానికి పంపారు.

జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 49 విన్నపాలు రాగా అందులో టౌన్ ప్లానింగ్ 31, ట్యాక్స్ 4, ఎల్.డబ్ల్యు,ఎస్ 4, ఎలక్ట్రికల్ 2, వెటర్నరీ 2, ఎంటమాలజీ, ఎస్టేట్స్, స్పోర్ట్స్, సి.ఎం.ఓ.హెచ్, ఇంజనీరింగ్, అడ్మిన్ విభాగాలకు ఒక్కొక్కటి చొప్పున విన్నపాలు వచ్చాయి.

జిహెచ్ఎంసి పరిధిలోని ఆరు జోన్లలో మొత్తం 70 అర్జీలు వచ్చాయి. అందులో కూకట్ పల్లి 28, శేరిలింగంపల్లి 16, సికింద్రాబాద్ 11, ఎల్బీనగర్ జోన్ లో 9, చార్మినార్ జోన్ లో 4, ఖైరతాబాద్ జోన్ లో రెండు అర్జీలు వచ్చాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్లు నళిని పద్మావతి, వేణుగోపాల్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, రఘు ప్రసాద్, సత్యనారాయణ, అడిషనల్ సిసిపి లు గంగాధర్, జాయింట్ కమిషనర్ మహేష్ కులకర్ణి, యస్ సి పనస రెడ్డి, ఇరిగేషన్ యస్ ఈ నారాయణ, ఎస్టేట్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఆయా విభాగాల అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# ఆగని హైడ్రా దూకుడు

హైదరాబాద్: హైడ్రా.. జెట్ స్పీడ్‌తో దూసుకుపోతున్నది. అక్రమార్కుల భరతం పడుతున్నది. చెరువుల ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లలో అక్రమంగా నిర్మించిన కట్టడాలను శరవేగంగా కూల్చివేస్తూ వెళ్లుతున్నది. హైదరాబాద్ ట్రైసిటీలోని పలు చెరువుల సమీపంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాలను, షెడ్లను, లే ఔట్లను హైడ్రా ఆదివారం తొలగించింది. హైడ్రా విభాగం అధికారులు, స్థానిక రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్, పోలీసుల ఆధ్వర్యంలో ఈ తొలగింపులు జరిగాయి. ఈ నేపథ్యంలోనే అక్రమ కట్టడాలు, లే ఔట్లను తొలగించి హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ మీడియాతో మాట్లాడుతూ కీలక వివరాలు పంచుకున్నారు.అదే విధంగా ఆయన పౌరులకు కీలక సూచనలు చేశారు. నగరవాసులు తమ సొంతింటి కలను సాకారం చేసుకునే క్రమంలో జాగ్రత్తగా వ్యవహరించాలని చెప్పారు. అపార్ట్‌మెంట్లు, వ్యక్తిగత ఇళ్లు, స్థలాలు కొనుగోలు చేసేటప్పుడు.. అవి ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలో ఉన్నాయా? లేవా? అనేది కచ్చితంగా నిర్ధారించుకోవాలని, అవి ఏ చెరువుకు చెందిన ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలో లేనట్టయితేనే కొనుగోలు చేయాలని సూచించారు.మాధాపూర్‌లోని సున్నం చెరువుకు సంబంధించిన ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ భూములను అధికారులు తిరిగి స్వాధీనం చేసుకున్నారు. సున్నం చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మిస్తున్న నాలుగు అంతస్తుల, రెండు అంతస్తుల భవనాలను కూల్చివేశారు. 30కి పైగా షెడ్లను తొలగించి సుమారు పది ఎకరాల భూమిని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అలాగే, దుండిగల్ కొత్వాల్ చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో అక్రమంగా నిర్మిస్తున్న పదకొండు డూప్లెక్స్ భవనాలను తొలగించిన అధికారులు రెండు ఎకరాల భూమిని స్వాధీనం చేసుకున్నారు.

ఇదే సందర్భంలో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ కొన్ని అంశాలపై స్పష్టత ఇచ్చారు. ప్రజలు నివాసముంటున్న కట్టడాలను తాము తొలగించబోమని, ఆ నివాసాలు చెరువుల ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలో ఉన్నప్పటికీ వాటిని కూల్చివేయబోమని స్పష్టం చేశారు. నివాసముంటున్న ఇళ్లను ఎట్టిపరిస్థితుల్లో కూల్చివేయబోమని హైదరాబాద్ ప్రజలకు తెలియజేస్తున్నామని, గందరగోళ పడొద్దని, భయాందోళనలు అక్కర్లేదని తెలిపారు. కొత్తగా చేపట్టే నిర్మాణాలను అడ్డుకుంటామని, ఇప్పటికే శాశ్వత నివాసాలుగా ఉన్న వాటికి సంబంధించి ప్రభుత్వం తెచ్చే పాలసీ ఆధారంగా నడుచుకుంటామని వివరించారు. ఈ రోజు మాధాపూర్ సున్నం చెరువు, దుండిగల్‌లోని మల్లంపేట్ చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లలో అనుమతులు లేని.. నిర్మాణంలో ఉన్న కట్టడాలను తొలగించామని వివరించారు. ఇక అమీన్‌పూర్‌లో అక్రమంగా నిర్మించిన కాంపౌండ్ వాల్స్, గదులు, షెడ్లు ఉన్నాయని, వాటిని తొలగించామని తెలిపారు. ఇవి ఏపీకి చెందిన పన్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామ్ భూపాల్ రెడ్డికి చెందినవని పేర్కొన్నారు. సున్నం చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మించిన కొన్ని షెడ్లు, హోటల్‌లు వ్యాపారానికి ఉపయోగిస్తున్నారని, వాటిని కూల్చేశామని చెప్పారు.అదే విధంగా, అమీన్ పూర్ పెద్ద చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలోని 51 ఎకరాల్లోని ఎలాంటి అనుమతులు లేకుండా చేపడుతున్న నిర్మాణాలను తొలగించారు. రోడ్లను సైతం ఆక్రమిస్తూ పద్మావతి నగర్‌లో ఏర్పాటు చేసిన అక్రమ లే అవుట్‌కు చెందిన ప్రహరీ గోడ, రెండు సెక్యూరిటీ గదులను తొలగించినట్టు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వెల్లడించారు.మల్లంపేట చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో అక్రమంగా నిర్మించిన ఏడు విల్లాలను(అందులో ఎవరూ నివాసంలో లేరు) తొలగించామని, వీటికి నిర్మాణ అనుమతులు లేవని కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలిపారు. వీటిని విజయలక్ష్మీ అనే బిల్డర్ నిర్మించారని, ఆమెపై అనేక నేరపూరిత కేసులు ఉన్నాయని, స్థానికంగా ఆమెను లేడీ డాన్ అని పిలుస్తారని, స్థానిక నాయకుల తోనూ ఆమెకు సంబంధాలు ఉన్నాయని వివరించారు.

# భారత రాజకీయాల్లో గౌరవం ఉండదు

వాషింగ్టన్: ఏ ప్రాంతమైన కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ టార్గెట్ ఒక్కటే. అదే బీజేపీ లేదా ఆర్ఎస్ఎస్. ప్రస్తుతం అమెరికాలో పర్యటిస్తున్న ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ వైఖరిని తూర్పారబట్టారారు. భారత దేశ రాజకీయ వ్యవస్థలో గౌరవం అనేది లేదని తేల్చేశారు రాహుల్‌గాంధీ ప్రస్తుతం అమెరికాలో పర్యటిస్తున్నారు. టెక్సాస్‌లోని ఇండో- అమెరికా కమ్యూనిటీ ప్రజలతో ముచ్చటించారు. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారాయన. దేశానికి సంబంధించి చాలా విషయాలు బయటపెట్టారు. ప్రధాని నరేంద్రమోదీని టార్గెట్ చేస్తూ కీలక విషయాలు ప్రస్తావించారాయన.భారత దేశ రాజకీయ వ్యవస్థలో ప్రేమ, గౌరవం అనేది లేదని తేల్చిపారేశారాయన. రాజకీయ నాయకులు కులమతాలు, భాషలు, రాష్ట్రాలకు అతీతంగా అందర్నీ ప్రేమించాలని.. ప్రస్తుతం అవేమీ కనిపించలేదని మనసులోని మాట బయపెట్టారు. వీటిని తిరిగి రాజకీయాల్లోకి తీసుకొచ్చేందుకు తన వంతు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు.భారత్ అంటే ఒకే ఆలోచనని ఆర్ఎస్ఎస్ నమ్ముతోందని, తాము మాత్రం బహుళ ఆలోచనలని భావిస్తున్నామన్నారు. చట్ట సభల్లో అందరికీ ప్రాతినిధ్యం ఉండాలని తాము కోరుకుంటున్నామని తెలిపారు. కులం, భాష, సంప్రదాయాలతో సంబంధం లేకుండా ప్రతీ ఒక్కరూ అర్హులేనన్నారు. కానీ, భారత్‌లో అందుకోసం ఇప్పుడు పోరాటం చేయాల్సి వస్తుందన్నారు.ప్రస్తుతం పాలకులు రాజ్యాంగంపై దాడి చేస్తున్నారన్నది నిన్నటి ఎన్నికల్లో ప్రజలందరికీ అర్థమైందన్నారు. పనిలోపనిగా భారతదేశానికి నైపుణ్యాల సమస్య ఉందని చాలా మంది చెబుతారని గుర్తు చేశారు రాహుల్ గాంధీ. దేశంలో నైపుణ్యాల సమస్య ఉందని తాను అనుకోవడం లేదన్నారు. నైపుణ్యం ఉన్న వ్యక్తుల పట్ల భారతదేశానికి గౌరవం లేదన్నారు.రాజ్యాంగంపై దాడి చేసే వారెవరైనా మన సంప్రదాయంపై దాడి చేసినట్లేనని ప్రజలు అర్థం చేసుకున్నారని వివరించారు రాహుల్‌గాంధీ. అందుకే పార్లమెంటులోని తొలి ప్రసంగంలో తాను అభయముద్ర గురించి మాట్లాడిన విషయాన్ని గుర్తు చేశారు. తెలుగు అంటే కేవలం భాష మాత్రమేకాదని ఒక చరిత్ర అని అన్నారు. హిందీతో పోల్చి తెలుగు ను తక్కువ చేస్తే ఆ ప్రాంతం, అక్కడి చరిత్ర ముఖ్యంకాదని చెప్పినట్లేనని అన్నారు. ప్రపంచంలో చైనా ఆధిపత్యం ప్రస్తావించారు రాహుల్‌గాంధీ. దీనికారణంగా భారతదేశం, యుఎస్, ఇతర పశ్చిమాసియా దేశాలను నిరుద్యోగ సమస్య పట్టిపీడిస్తోందన్నారు. పెరుగుతున్న నిరుద్యోగాన్ని ఎదుర్కోవడానికి తయారీ రంగంలో భారతదేశం తన పాత్రను తిరిగి పొందాల్సిన అవసరాన్ని నొక్కి వక్కానించారు.పాశ్చాత్య దేశాలతోపాటు ఇండియాకు నిరుద్యోగ సమస్య ఉందన్న రాహుల్, ప్రపంచంలోని చాలా దేశాలకు ఆ సమస్యలు లేదన్నారు. ముఖ్యంగా చైనా విషయంలో కూడా. ఈరోజు తయారీ రంగంపై చైనా ఆధిపత్యం చెలాయిస్తోందని గుర్తు చేశారు.కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీపై ఓవర్సీస్ అధ్యక్షుడు శ్యామ్ పెట్రోడాపై ప్రశంసల జల్లు కురిపించారు. రాహుల్ విద్యావంతుడని, మంచి ఆలోచనపరుడని తెలిపారు. ఆయన ఆలోచనలను లోతుగా ఉంటాయన్నారు. ఏ అంశంపైనా డీప్‌గా ఆలోచిస్తారని, ఆయన్ని అర్థం చేసుకోవడం అంత సులభం కాదన్నారు.

# క్షేత్ర స్థాయి సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యం

**- సీపీ సుధీర్ బాబు**

**- ట్రాఫిక్ సిబ్బందికి నూతన టోపీలు అందజేసిన కమిషనర్**

రాచకొండ: రాచకొండ పరిధిలో పోలీసు సిబ్బంది సంక్షేమ చర్యలలో భాగంగా రాచకొండ ట్రాఫిక్ వింగ్ సిబ్బందికి (500) తెల్లటి టోపీలను ఈరోజు రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ క్షేత్ర స్థాయి సిబ్బంది శ్రేయస్సుకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తామని, రాచకొండ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న సిబ్బందికి ఈ టోపీలు ఒక చిరు ప్రశంస అని, వారికి విధి నిర్వహణ మరింత సులభతరం అవుతుంది అని పేర్కొన్నారు. క్షేత్ర స్థాయి విధుల నిర్వహణలో ట్రాఫిక్ విభాగ సిబ్బంది రోజువారీ విధుల్లో పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్న కమిషనర్ తక్షణమే స్పందించి ఎండలు మరియు వర్షం నుండి సిబ్బందికి మరింత సౌకర్యాన్ని మరియు రక్షణను అందించే ఉద్దేశంతో కొత్తగా రూపొందించిన టోపీలను ట్రాఫిక్ సిబ్బంది అందరికి అందించనున్నారు. గతంలో ట్రాఫిక్ సిబ్బందికి ఇవ్వబడ్డ వైట్ హెల్మెట్ల బరువు సుమారు 365 గ్రాములు కాగా కొత్త ట్రాఫిక్ టోపీల బరువు 165 గ్రాములు మాత్రమే అనగా 200 గ్రాములు తేలిక. తద్వారా రోజువారీ విధుల నిర్వహణలో ఈ టోపీలు సులభంగా ఉపయోగించడం మరియు మరింత సౌకర్యవంతంగా ఉంటాయని అన్నారు.

# నేవీ ఆఫీసర్ అరెస్ట్

హైదరాబాద్: పెళ్లి పేరిట ఓ యవతిని వేధించినందుకు ఇండియన్ నేవీ ఆఫీసర్ పోలీసులు అరెస్టైన వ్యక్తిని హైదరాబాద్‌లోని జనగాంపల్లికి చెందిన రమావత్ సునీల్ నాయక్ (26)గా గుర్తించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..హైదరాబాద్‌కు చెందిన రమావత్ సునీల్ నాయక్ (26) కొచ్చిలోని ఐఎన్ఎస్ విక్రాంత్‌లో భారత నావికా దళానికి చెందిన లెఫ్టినెంట్ హోదీలో సేవలు అందిస్తున్నారు. అయితే రమావత్ గత కొన్ని నెలలుగా సోషల్ మీడియా వేదికగా బాధత యువతితో స్నేహం చేస్తున్నారు. పంజాబ్‌కు చెందిన బాధితురాలు సిమ్లాలో ఉద్యోగం చేస్తుంది. అయితే రమావత్ సూచనల మేరకు ఆమె కొచ్చి వచ్చింది. అక్కడ ఓ అద్దె ఇంట్లో ఇద్దరూ కొంతకాలం కలిసి ఉన్నారు. ఇంతలో అక్కడి మీపంలోని కడవంతరలోని ఓ హోటల్‌లో ఉద్యోగం సంపాదించుకుంది. అనంతరం రమావత్ బాధిత యువతిని పెళ్లి చేసుకుంటానని నమ్మబలికి ఆమెపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు.ఆ తర్వాత కొంత కాలానికి పెళ్లి చేసుకోమని యువతి పట్టుబట్టేసరికి ఆమెపై సునీల్ నాయక్ భౌతిక దాడికి దిగాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు బీఎన్ఎస్ సెక్షన్ 69 ప్రకారం పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో రమావత్‌ను అరెస్టు చేసి కోర్టు ముందు హాజరుపరచగా, అతడిని జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు.

# వరంగల్ లో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం

వరంగల్ : భారతీయ జనతా పార్టీ సభ్యత్వం అంటే భారతదేశ అభివృద్ధిలో భాగస్వామ్యం అయినట్టేనని బిజెపి నాయకులు మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ అన్నారు. వరంగల్ నగరంలోని రాధాకృష్ణ గార్డెన్స్ లో వరంగల్ జిల్లా సంస్థాగత సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. బీజేపీ నాయకులు గంట రవి ఎ ధర్మారావు కుసుమ సతీష్ కె శ్రీధర్ అశోక్ రెడ్డీ పాపా రావు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా బూర నరసయ్య గౌడ్ మాట్లాడుతూ సభ్యత్వం తీసుకునేటప్పుడు సభ్యులకు అవగాహన కల్పించి వారిపై వారే సభ్యత్వం తీసుకునే విధంగా చేయాలని, భారతీయ జనతా పార్టీ సిద్ధాంతం దేశం మొదట తర్వాతనే పార్టీ అనే విధంగా ఉంటుందని, అన్ని వర్గాల ప్రజల వద్దకు వెళ్లి సభ్యత్వ నమోదు చేసి పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లాలని, ప్రతి బూత్ నుండి 200 మందికి సభ్యత్వం ఇచ్చే విధంగా కార్యకర్తలు కృషి చేయాలని, పది సంవత్సరాల బిజెపి ప్రభుత్వంలో ప్రజలు చిన్న తీర్పుగా భావించి సభ్యత్వం చేయాలని, ప్రతి కార్యకర్త కష్టపడి సభ్యత్వాలు నమోదు చేసి పార్టీని అభివృద్ధి వైపు నడిపించాలని బిజెపి నాయకులు మాజీ పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్య గౌడ్ పిలుపునిచ్చారు.

# కాళింది ఎక్స్‌ప్రెస్‌కు తృటిలో పెను ప్రమాదం

కాన్పూర్: ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో కాళింది ఎక్స్‌ప్రెస్‌కు తృటిలో పెను ప్రమాదం తప్పింది. కాన్పూర్‌లోని అన్వర్‌గంజ్-కాస్‌గంజ్ రైలు మార్గంలో పట్టాలపై ఉన్న గ్యాస్ సిలిండర్‌ను ఢీకొట్టింది. అయితే రైలుకు ఎలాంటి ప్రమాదం జరుగకపోవడంతో అంతా ఊపిరిపీల్చు కున్నారు. కాళింది ఎక్స్‌ప్రెస్ యూపీలోని ప్రయాగ్‌రాజ్ నుంచి కాన్పూర్ సెంట్రల్ మీదుగా హర్యానాలోని భివానీకి వెళ్తున్నది. ఈ క్రమంలో ఆదివారం రాత్రి శివరాజ్‌పూర్ ప్రాంతాంలో రైలు పట్టాలపై ఏదో అనుమానాస్పద వస్తువు ఉన్నట్లు గుర్తించిన లోకోపైలట్ వెంటనే ఎమర్జెన్సీ బ్రేకులు వేసి ట్రెయిన్‌ను ఆపేశాడు. అప్పటికే రైలు సిలిండర్‌ను ఢీకొట్టడంతో అది పట్టాలకు సుమారు 50 మీటర్ల దూరంలో ఎగిరిపడింది. అయితే రైలుకు ఎలాంటి ప్రమాదం జరుగలేదు. సమాచారం అందుకున్న ఆర్పీఎఫ్ బృందం సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించింది. విచారణ అనంతరం ఆర్‌పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ ఓపీ మీనా బృందం సిలిండర్‌ను స్వాధీనం చేసుకుంది. అలాగే సంఘటనా స్థలంలో ఒక పెట్రోల్ బాటిల్, అగ్గిపెట్టను కూడా గుర్తించారు. రైలును పట్టాలు తప్పించేందుకు గుర్తుతెలియని వ్యక్తులు కావాలనే వీటిని ట్రాక్‌పై పెట్టినట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధరించారు. నిందితులను గుర్తించేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని, బాధ్యులను కఠినంగా శిక్షిస్తామని పోలీసులు తెలిపారు. కాగా, రైలును కొద్దిసేపు నిలిపివేసిన అధికారులు.. ఆ మార్గాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం ముందుకు వెళ్లేందుకు అనుమతించారు.

# ఇక సెల్లార్ నిర్మాణాలకు చెల్లు..

హైదరాబాద్: గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని అక్రమ నిర్మాణాలను ఇప్పటికే హైడ్రా అధికారులు కూల్చేస్తున్నారు. ప్రభుత్వ స్థలాలు కబ్జా చేసి చేపట్టిన నిర్మాలు కూల్చేస్తున్నారు. ఇక నగరంలో చేపట్టే నిర్మాణాల విషయంలోనూ కీలక నిర్ణయం తీసుకునే దిశగా పురపాలక శాఖ కసరత్తు చేస్తోంది. అందులో భాగంగా.. నగరంలో సెల్లార్ల నిర్మాణానికి స్వస్తి పలకాలని భావిస్తున్నారు. బహుళ అంతస్తుల్లో వెహికల్ పార్కింగ్ కోసం ఈ సెల్లార్ల నిర్మాణాలను చేపడుతున్నారు.అయితే ఈ సెల్లార్లపై నగరవాసులపై ఫిర్యాదులు వస్తున్నాయి. వర్షాకాలంలో సెల్లార్లలో వర్షపు నీరు చేరి ఇతరులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. మోటార్లతో నీటిని తోడి రోడ్లపైకి వదులుతున్నారు. ఈ సెల్లార్ల నిర్మాణాలకు చాలా లోతు తవ్వాల్సి వస్తుండటంతో అందులో నుంచి వచ్చే మట్టితో పాటు పక్క బిల్డింగ్‌ల వారికి సమస్యగా మారుతుంది. ఇక హైదరాబాద్ నగరం భూకంప ప్రభావిత ప్రాంతాల జోన్‌లో ఉన్నట్లు కొన్ని నివేదికలు బయటపడ్డాయి. పలు ప్రాంతాల్లో భూకంపాలకు ఆస్కారం ఉన్నట్లు ప్రభుత్వం కూడా గతంలోనే గుర్తించింది. అటువంటి చోట్ల సెల్లార్ల నిర్మాణాలు చేపడితే ప్రమాదకరమని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఇక నుంచి నగరంలో చేపట్టే సెల్లార్లను అనుమతించక కూడదని ఓ నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. ఈ అంశంపై మున్సిపల్ చట్టంలోని బిల్డింగ్ నిర్మాణ అనుమతుల నిబంధనలను సవరించనున్నట్లు తెలిసింది. అయితే బహుళ అంతస్తుల్లో పార్కింగుకు సెల్లార్ల స్థానంలో స్టిల్ట్‌లను చేపట్టాలని అధికారులు డిజైన్‌లో సవరణలు సూచిస్తున్నారు. సెల్లార్లు తవ్వకుండా భూమి నుంచే పార్కింగ్ కోసం నిర్మాణాలు చేపట్టడాన్ని స్టిల్ట్ అంటారు. ఈ స్టిల్ట్ స్టిల్ట్ నిర్మాణాలకు అనుమతి ఇవ్వాలని భావిస్తున్నారు.

ఆ మేరకు నిర్మాణ ఎత్తులో యజమానులకు వెసులుబాటు కల్పించాలని డిసైడ్ అ?యయారు.అయితే ఈ స్టిల్ట్‌ల నిర్మాణాలకు కమర్షియల్ భవనాల నిర్మాణదారులు ఆసక్తి చూపటం లేదని తెలిసింది. కమర్షియల్ బిల్డింగుల్లో గ్రౌండ్ ఫ్లోర్‌కు భారీగా డిమాండ్ ఉంటుంది. ఆ స్థానంలో పార్కింగ్ సదుపాయం కల్పిస్తే నష్టపోతామన్న భావన వారిలో వ్యక్తమవుతోంది. అయినా ఏ మాత్రం వెనక్కి తగ్గకుండా స్టిల్ట్ విధానాన్నే అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిసింది. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన రానున్నట్లు సమాచారం.

# యూపీఐతో మోసాలకు పాల్పడుతున్న ముఠా అరెస్ట్

**- రూ.4 కోట్ల మేర మోసం**

**- నెల వ్యవధిలోనే 1120 మోసాలు**

**- నిందితులు రాజస్థాన్‌కి చెందిన వారుగా గుర్తింపు : సైబరాబాద్ క్రైమ్స్ డీసీపీ నరసింహ**



మియాపూర్: యూపీఐ మోసాలతో డబ్బులు కాజేస్తున్న అంతర్రాష్ట్ర ముఠాను సైబరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. రూ.4కోట్ల మోసాలకు పాల్పడ్డ 13 మందిని రిమాండ్‌కు తరలించారు. వీరు రూ. 4 కోట్ల వరకు మోసాలకు పాల్పడినట్టు గుర్తించారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను సైబరాబాద్ కమిషరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీసీపీ నరసింహ వెల్లడించారు. సుమారు 20 నుంచి 25 మధ్య వయస్సు గల రాజస్థాన్‌కు చెందిన కొందరు యువకులు ఓ ముఠాగా ఏర్పడి.. హైదరాబాద్‌లోని బజాజ్ షోరూమ్‌లే టార్గెట్‌గా తనిఖీ చేసేవారు. విలువైన ఎలక్ట్రానిక్ వస్తువులను కొనుగోలు చేసి షోరూమ్ క్యూఆర్ స్కాన్‌ను రాజస్థాన్‌కు చెందిన వారి ముఠాకు పంపేవారు. వారు అక్కడ నుంచి డబ్బును పంపించి రెండు రోజుల తర్వాత రాంగ్ పేమెంట్ అని బ్యాంక్ వారికి చెప్పడంతో వారి డబ్బులు తిరిగి అకౌంట్‌లోకి రిటర్న్ చేసుకునేవారు. ఈ విషయమై సైబరాబాద్, హైదరాబాద్, రాచకొండ, తెలంగాణలోని పలు ప్రాంతాల్లో కూడా కేసులు నమోదయ్యాయి. బజాజ్ ఎలక్ట్రానిక్స్ సంస్థ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సీసీఎస్ శంషాబాద్, సీసీఎస్ బాలనగర్, మాదాపూర్, కేపీహెచ్‌బీ పోలీసులు సంయుక్తంగా దర్యాప్తు చేపట్టారు. సోమరాజు, సునిల్, లాక్రామ్, శర్వాణ్, సోమరాజ్, శివలాల్, రమేష్, శ్రావణ్, పప్పురామ్, శ్రవణ్, రాకేష్, రమేష్, అశోక్‌కుమార్‌ను పోలీసులు అరెస్టు చేశారు. వీరి నుంచి రూ.1.72 లక్షల నగదు, రూ.50 లక్షల విలువ గల ఎలక్ట్రానిక్ వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ప్రధాన నిందితునితో పాటు ముఠాలోని సభ్యులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను రాజస్థాన్‌ను పంపించినట్టు డీసీపీ తెలిపారు. అరెస్ట్ చేసిన 13మంది నిందితులను కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. ఈ సమావేశంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థ పూర్తిగా నిర్లక్ష్యం

**- రేవంత్‌ను సచివాలయంలో ఉంచి తాళమేసే రోజులొస్తాయి..**


**- సీఎంపై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఫైర్**

హైదరాబాద్: సీఎం రేవంత్ రెడ్డి పాలనపై బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇప్పటికే టీచర్లకు సరిగా జీతాలు ఇవ్వని కాంగ్రెస్ సర్కార్.. గురుకులాల అద్దె భవనాలకు బిల్లులు చెల్లించకపోవడంతో.. గేట్లకు తాళాలు వేస్తున్న పరిస్థితి నెలకొంది. ఈ ఘటనపై బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పందించారు.రోమ్ నగరం తగలబడి పోతుంటే కోటలో కూర్చొని ఫిడేలు వాయించినట్లుగా తెలంగాణలో రేవంత్ రెడ్డి పాలన ఉందని ఆర్ఎస్పీ విమర్శించారు. ఉదాహరణకు.. సోమవారం ఉదయం వనపర్తి జిల్లాలో గురుకుల డిగ్రీ కళాశాల, పెద్దమందడి పాఠశాలలకు గత తొమ్మిది నెలలుగా అద్దె చెల్లించలేదు.

దీంతో బిల్డింగ్ ఓనర్ వందల మంది పిల్లలు లోపల ఉండగానే బయటనుండి తాళం వేసుకొని పోయాడు. కిరాయి చెల్లిస్తేనే ఉపాధ్యాయులను లోపలికి పోనిస్తాను అంటున్నడంట! మరోవైపు ముఖ్యమంత్రి గారేమో హైడ్రా మత్తులో మునిగితేలుతున్నరు! అంటూ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నిప్పులు చెరిగారు.సీఎం రేవంత్ రెడ్డి గారూ.. పేదల ఇళ్లను కూల్చి రాక్షసానందం పొందడం కాదు.. దమ్ముంటే ప్రజల్లో తిరిగి వాళ్ల కన్నీళ్లు తుడవండని సూచించారు. లేకపోతే త్వరలోనే ప్రజలు మిమ్మల్ని సచివాలయంలో పెట్టి బయటనుండి తాళమేసే రోజులు వస్తాయని ఆర్ఎస్పీ పేర్కొన్నారు.

# కేబుల్ తొలగింపు పనులు త్వరగా చేయండి

**- టీజీఎస్పీడీసీఎల్ సీఎమ్‌డీ ముషారఫ్ ఫరూఖీ**




హైదరాబాద్: విద్యుత్ స్తంభాలపై అడ్డదిడ్డంగా, ప్రాణాంతకంగా ప్రజలకు, సిబ్బందికి ఇబ్బంది కలిగిస్తున్న కేబుల్స్‌ను వెంటనే తొలగించాలని తెలంగాణ రాష్ట్ర దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎస్పీడీసీఎల్) సీఎమ్‌డీ ముషారఫ్ ఫారూఖీ ఆదేశించారు. ఇప్పటికే అనేకసార్లు సమావేశాలు నిర్వహించి కేబుల్ ఆపరేటర్లు, ఇంటర్నెట్ ప్రొవైడర్ల ప్రతినిధులకు విజ్ఞప్తి చేశామన్నారు. సోమవారం మరోసారి వారితో సమావేశం నిర్వహించి, పనుల పురోగతిని కోరారు. ముఖ్య రహదారులపై దాదాపు 50 శాతం పోల్స్‌పై అడ్డదిడ్డంగా వేలాడుతున్న కేబుల్స్‌ను సరిచేశామనీ, మిగిలిన వాటిని కూడా వీలైనంత త్వరగా తొలగిస్తామనీ, దానికి కొంత గడువుకావాలని తెలంగాణ కేబుల్ ఇంటర్నెట్ అసోసియేషన్ సభ్యులు కోరారు. దీనిపై సీఎమ్‌డీ స్పందిస్తూ ఆక్ట్ ఫైబర్, జీటీపీఎల్, భారత్ ఫైబర్, ఐ నెట్ సంస్థలు తమకు కేటాయించిన పనుల్ని వందశాతం పూర్తి చేశాయని తెలిపారు. కొన్ని సంస్థలు మాత్రమే తొలగింపు పనులు చేపడుతున్నాయనీ, మిగిలిన వారు కూడా తొలగింపు పనులు చేపట్టాలన్నారు. ఇప్పటికే చాలా సమయం ఇచ్చామనీ, ఆపరేటర్ల అభ్యర్థనను సీఎం, డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్లి, వారి అభిప్రాయం ప్రకారం తదుపరి కార్యాచరణ సూచిస్తామన్నారు. సమావేశంలో డైరెక్టర్ కమర్షియల్ కే రాములు, అసోసియేషన్ ప్రతినిధులు సతీష్‌బాబు, సలాం తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా లోనే బీజేపీ పార్టీ అత్యధిక సభ్యత్వ నమోదు చేయాలి

## – ధోనికెలా నవీన్ జిల్లా కన్వీనర్




మెట్ పల్లి: మెట్ పల్లి బిజెపి పార్టీ కార్యాలయంలో ఉదయం జగిత్యాల జిల్లా బిజెపి సంయుక్త మోర్చా ముఖ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ముఖ్య సమావేశంలో సంయుక్త మోర్చాల జిల్లా కన్వీనర్ దొనికెలా నవీన్ వారు మాట్లాడుతూ జగిత్యాజిల్లాలోనే అత్యధికంగా బీజేపీ పార్టీ సభ్యత్వ నమోదు చేయాలని కోరారు. భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు ప్రతి ఒక్క కార్యకర్త చేయాలని, దేశంలో మూడోసారి బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, ప్రజలు ఎంతో నమ్మకంతో ఎన్నుకున్నారని అన్నారు. మోర్చా ప్రతి కార్యకర్త కష్టపడి ఎన్నికల్లో గెలుపుకు సహకారం చేశారని, అదేవిధంగా ఈ సభ్యత్వ నమోదు కూడ చేయాలని కోరారు. ఎవరైన సభ్యత్వ నమోదు చేసిన నేరుగా కేంద్ర పార్టీకి చేరుతుందని, మన జిల్లాలో అత్యధిక నమోదు చేయాలని ఉద్దేశంతో ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి బూతు స్థాయిలో నాయకులు సభ్యత నమోదు చేయాలని సూచించారు. వచ్చేవి గ్రామిణ సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎలక్షన్లు మరియు రాబోయే మున్సిపల్ చైర్మన్ ఎలక్షన్లు జరుగుతాయని దీని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు పార్టీకి కష్టపడి పని చేసి సభ్యత్వం నమోదు చేయాలని కోరారు . అనంతరం అకాల మరణం పొందిన కౌన్సిలర్ మర్రి పోచయ్యకు రెండునిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి డాక్టర్ యాదగిరి బాబు, కోరుట్ల అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, బిజెపి పట్టణ అధ్యక్షులు బొడ్ల రమేష్ , జిల్లా అధికార ప్రతినిధి వడ్డేపల్లి శ్రీనివాస్, ఏలేటి నరేందర్ రెడ్డి, నరసింహారెడ్డి, ఆకుల రంజిత్, ఉరుముమట్ల చరణ్, బత్తుల శ్రీనివాస్, కలాల సాయిచంద్, పీసు రాజేందర్ రెడ్డి, పన్నాల రాఘవరెడ్డి, బొడ్ల నరేష్, రమేష్ యాదవ్, పన్నాల లక్పతి రెడ్డి, కుడుకారపు వినోద్ రెడ్డి, జెట్టి రూపేష్, శ్రీకాంత్ తదితరులు మోర్చా కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో వానల భయం

హైదరాబాద్: బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం భారత వాతావరణ శాఖ అంచనాలకు తగ్గట్టుగానే ఒడిశాలోని పూరీ దగ్గర ఉదయం 11:30 గంటలకు తీరం దాటింది. దీని ప్రభావం రాష్ట్రంలో మరో 24 గంటల పాటు ఉంటుందని వాతావరణ అధికారులు వెల్లడించారు. వాయుగుండం అదే తీవ్రతతో సోమవారం అర్ధరాత్రి వరకూ కొనసాగుతూ బలహీనపడుతుందని విశాఖ తుపాన్ హెచ్చరికల కేంద్రం అంచనా వేస్తోంది. శ్రీకాకుళం , విజయనగరం, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, విశాఖ, అనకాపల్లి జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. అటు, తూ.గో, పశ్చిమగోదావరితో పాటు ఉమ్మడి కృష్ణా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. అలాగే, విశాఖ, తూ.గో జిల్లాలకు ఫ్లాష్ ఫ్లడ్స్ వచ్చే ప్రమాదం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. గంటకు 30 – 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని పేర్కొన్నారు. మరోవైపు, వాయుగుండం ప్రభావంతో దక్షిణ ఒడిశా జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపారు. మల్కాన్‌గిరిలో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి.రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలపై ఆయన అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. బుడమేరు వరద ప్రభావం తగ్గినందున కొంత ఉపశమనం లభించిందని పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర, గోదావరి జిల్లాల్లో పరిస్థితులపై కలెక్టర్లు, ఉన్నతాధికారులను ఆరా తీశారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ, కాకినాడ, ఏలూరు, తూ.గో జిల్లాల కలెక్టర్లతో ఆయన మాట్లాడారు. కాల్వల్లో వరద ప్రవాహాలు, గట్ల పటిష్టతను డ్రోన్ల ద్వారా అంచనా వేయాలని సూచించారు. వరద తగ్గిన ప్రాంతాల్లో పారిశుధ్య పనులు ముమ్మరంగా చేయాలని.. అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త వహించాలని నిర్దేశించారు. పునరావాస కేంద్రాల్లోని బాధితులకు ఆహారం, తాగునీరు అందించాలన్నారు. వైద్య శిబిరాలు కొనసాగించాలని పేర్కొన్నారు. అటు, విజయవాడలోని కొన్ని ఇళ్లు మినహా విద్యుత్ పునరుద్ధరణ పూర్తైందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

తెలంగాణలోనూ.. తెలంగాణలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. మంగళ, బుధవారాల్లోనూ కొన్నిచోట్ల వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని చెప్పారు. ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, కరీంనగర్, జగిత్యాల, కరీంనగర్, ములుగు, పెద్దపల్లి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు.

# తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలి



పెద్దపల్లి: తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలని కోరుతూ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈనెల 27న హైదరాబాద్ హరిహర కళాభవన్లో జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఘన సన్మాన కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరణను జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ హాజరై కలెక్టరేట్ నుండి అమరవీరుల స్తూపం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి, అనంతరం అమరవీరుల స్తూపం వద్ద పోస్టర్లు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పలువురు ఉద్యమకారులు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం గల్లీ నుండి ఢిల్లీ రాక అనేక పోరాటాలు చేసామని ఎన్నో అవమానాలు ఆటుపోటులు భరించుకుంటూ రాష్ట్ర సాధనలో క్రియాశీలకంగా వ్యవహరించామని రాష్ట్రం వస్తే తమ జీవితాలు , ప్రజల జీవితాలు బాగుపడతాయని ఎన్నో ఆశలతో రాష్ట్రాన్ని సాధించుకుంటే గత కేసీఆర్ ప్రభుత్వం ఉద్యమకారులను పూర్తిగా విస్మరించిందన్నారు. ఉద్యమకారులు ఆర్థికంగా, రాజకీయంగా నష్టపోయి జీవితాలే భారంగా బతుకుతున్నారని ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని ఉద్యమకారులకు తగిన గౌరవం , సముచిత స్థానం కల్పించాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డిపై తమకు పూర్తి విశ్వాసం ఉందని సీఎం , రాష్ట్ర మంత్రులు , ఎంపీలు , ఎమ్మెల్యేలు ఉద్యమకారుల సంక్షేమంపై ఆలోచించాలని కోరారు. పెద్దపల్లి జిల్లాలో ఉన్న ఉద్యమకారులు 27న హైదరాబాద్ హరిహర కళాభవన్లో జరిగే ఉద్యమకారుల ఘన సన్మాన కార్యక్రమానికి భారీగా తరలి రావాలని పిలుపునిచ్చారు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు , పెద్దపెల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ , ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఈ జిల్లా ఉద్యమకారులకు అండగా నిలవాలని చీమ శ్రీనివాస్ అన్నారు. తమ జీవితాలను త్యాగం చేస్తేనే ఈ రాష్ట్ర ఏర్పడిందని మన నీళ్ల నిధులు నియామకాల కోసమే పోరాటం చేశామని గుర్తు చేశారు. ప్రతి తెలంగాణ ఉద్యమకారునికి న్యాయం జరిగే వరకు ఈ పోరాటం కొనసాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో చంద్రకళ నూనె రాజేశం, శంకర్ , సురేందర్ , సుధాకర్, రవి, భాస్కర్, రాజు, సదాశివ, కుమారస్వామి శ్రీనివాస్, రాములు, కనకయ్య , సదానందం , అంజి , ధనుంజయ్ , గగన్ , మల్లయ్య , తిరుపతి , చంద్రయ్య ,కోమరయ్య , సమయ్య ,కిటస్వామి , రౌతు సందీప్ మరియు తెలంగాణ ఉద్యమ నాయకులు , నాయకురాలు భారీగా పాల్గొన్నారు.

# నెల రోజుల్లో వైఖరి తేల్చండి

## స్పీకర్ కు సూచించిన హైకోర్టు

హైదరాబాద్: బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలకు న్యాయస్థానంలో ఎదురుదెబ్బ తగిలింది. వారి అనర్హతపై 4 వారాల్లో నిర్ణయం తీసుకోవాలని స్పీకర్ కార్యాలయానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. అప్పటిలోగా నిర్ణయం తీసుకోకపోతే సుమోటోగా కేసు విచారిస్తామని తెలిపింది.పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేసేలా స్పీకర్‌ను ఆదేశించాలని బీఆర్ఎస్ ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై అనర్హత వేటు వేయాలని హైకోర్టులో బీఆర్ఎస్ పిటిషన్ వేసింది. దానిపై విచారించిన ధర్మాసనం.. తాజా ఆదేశాలు జారీ చేసింది.ఎమ్మెల్యేల అనర్హతపై హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని ఃఖీూ నేత హరీష్ రావు అన్నారు. హైకోర్టు తీర్పు కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న అప్రజాస్వామ్య విధానాలకు చెంపపెట్టని తెలిపారు. తెలంగాణ హైకోర్టు తీర్పుతో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత పడటం ఖాయమని హరీష్ రావు స్పష్టం చేశారు. అనర్హత కారణంగా ఉపఎన్నికలు జరిగే నియోజకవర్గాల్లో ఃఖీూ గెలుపు తథ్యమని ఎక్స్ వేదికగా హరీష్ రావు తెలిపారు.తాము పార్టీ మారినప్పుడు పార్టీని విలీనం చేశామని, కాని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో జరిగింది పార్టీ ఫిరాయింపని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మూడు నియోజకవర్గాల్లో కచ్చితంగా ఉపఎన్నికలు వస్తాయని తెలిపారు.అనర్హత పిటిషన్ల వ్యవహారంలో స్పీకర్‌కు ఇమ్యూనిటీ ఉండదని హైకోర్టులో ఃఖీూ తరపున వాదనలు వినిపించిన ప్రముఖ న్యాయవాది గండ్ర మోహన్‌రావు అన్నారు. హిమాచల్ ప్రదేశ్‌లోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించిన 24 గంటల్లోనే వారిపై అనర్హత వేటు వేసిన విషయాన్ని హైకోర్టు దృష్టికి తెచ్చినట్టు ఆయన తెలిపారు. హైకోర్టు ఆదేశాలను పాటిస్తూ నాలుగు వారాల్లోగా స్పీకర్ చర్యలు తీసుకుంటారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.మణిపూర్ ఎమ్మెల్యేల కేసును కూడా పిటిషనర్ల తరఫున న్యాయవాదులు హైకోర్టుకు వివరించారు. 142 ఆర్టికల్ కింద సుప్రీంకోర్టు స్పీకర్‌కు నోటీసులు జారీ ఇచ్చిందని పేర్కొన్నారు. ఇక్కడ పార్టీ మారడమే కాకుండా మొన్న జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కూడా పోటీ చేశారని దానం నాగేందర్ ఇష్యూను కోర్టుకు వివరించారు పిటిషనర్లు.స్పీకర్‌ను ఆదేశిస్తే రెండు వ్యవస్థల మధ్య ఘర్షణపూరిత వాతావరణం ఏర్పడుతుందని ప్రభుత్వం తరుఫున న్యాయవాదులు వాదించారు. ఈ కేసులో అడ్వకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి ప్రభుత్వం తరఫున వాదనలు వినిపించారు. దానం, కడియం తరఫున శ్రీరఘురాం, మయూర్‌రెడ్డి, జంధ్యాల రవిశంకర్ కోర్టులో వాదించారు.

### నాలుగు వారాల గడువు


పిటీషన్ల తరఫున వాదను పరిగణలోకి తీసుకున్న హైకోర్టు గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను కూడా పరిగణలోకి తీసుకుంది. నెల రోజుల్లో నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌ను ఆదేశించింది. ఎప్పుడు నోటీసులు ఇస్తారు... ఎప్పుడు విచారణకు పిలుస్తారు. ఎప్పటి నుంచి వాదనలు వింటారు... ఎప్పటి లోపు ప్రొసీడింగ్స్ పూర్తి చేస్తారో వివరంగా షెడ్యూల్ తెలియజేయాలని ఆదేశించింది హైకర్టు. నాలుగు వారాల్లో షెడ్యూల్ రిలీజ్ చేయకపోయినా నిర్ణయం ప్రకటించకున్నా తామే ఓ నిర్ణయం చెబుతామని పేర్కొంది హైకోర్టు.స్వాగతించిన బీఆర్ఎస్ తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేలపై నెల రోజుల్లో నిర్ణయం తీసుకోవాలన్న హైకోర్టు తీర్పును బీఆర్ఎస్ స్వాగతించింది. తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సోషల్ మీడియా వేదికగా స్పందించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్‌రావు కీలక కామెంట్స్ చేశారు. ఆయన ఏమన్నారంటే..." ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌లపై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నాం. ఎమ్మెల్యేల అనర్హత అప్లికేషన్లపై హైకోర్టు ఇచ్చిన తీర్పు కాంగ్రెస్ పార్టీ అప్రజాస్వామ్య విధానాలకు చెంప పెట్టు." కాంగ్రెస్ పార్టీ విధానాలను దుయ్యబట్టారు. ఈ తీర్పుతో తెలంగాణలో ఉపఎన్నికలు రాబోతున్నాయని అన్నారు హరీష్. ఆ ఎలక్షన్స్‌లో కచ్చితంగా బీఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుందని అభిప్రాయపడ్డారు. "తెలంగాణ హైకోర్డు తీర్పుతో పార్టీ మారిన ఎమ్మెల్యేలు అనర్హతకు గురికావడం తథ్యం. తెలంగాణ హైకోర్డు తీర్పు ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ స్ఫూర్తిని నిలబెట్టే విధంగా ఉంది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు అనర్హతకు గురై ఆయా నియోజకవర్గాల్లో ఉపఎన్నికలు రావడం తథ్యం. అనర్హత కారణంగా ఉపఎన్నికలు జరిగే నియోజకవర్గాల్లో బీఆర్ ఎస్ గెలుపు తథ్యం. ప్రజాస్వామ్యంలో రాజ్యాంగబద్ధమైన వ్యవస్థలను గౌరవించి నాలుగు వారాల్లో స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు హరీష్. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని డిమాండ్ చేశారు"హైకోర్డు తీర్పునకు అనుగుణంగా రాష్ట్ర శాసనసభాపతి నాలుగు వారాల్లో నిర్ణయం తీసుకుని ప్రజాస్వామ్యాన్ని కాపాడతారని ఆశిస్తున్నాం." అని అభిప్రాయపడ్డారు.

# అధికారులు లోతట్టు ప్రాంతాల్లో పర్యటించాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

జయశంకర్ భూపాలపల్లి: ప్రభుత్వ యంత్రాంగం లోతట్టు ప్రాంతాల్లో పర్యటిస్తూ వరద పరిస్థితులను పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయం నుండి మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడివోలు, ఇరిగేషన్ అధికారులతో భారీ వర్షాలు, వరద సహాయక చర్యలపై టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ శాఖ సూచన మేరకు జిల్లాకు భారీ వర్ష సూచన ఉన్న నేపథ్యంలో గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రభుత్వ యంత్రాంగం వరద సహాయక చర్యలను పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. గడిచిన కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు యంత్రాంగం అప్రమత్తంగా ఉందని, ఎలాంటి సంఘటనలు జరుగకుండా పటిష్ఠ పర్యవేక్షణ చేసారని అభినందిస్తూ వర్షాలు పూర్తిగా తగ్గే వరకు చర్యలు కొనసాగించాలని అన్నారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి మురుగునీటి నిల్వలు లేకుండా పరిశుభ్రం చేయాలని మున్సిపల్, పంచాయతి అధికారులను ఆదేశించారు. కాళేశ్వరానికి ఎగువ నుండి వరద వచ్చే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు. వర్షాలకు చెరువులు అలుగులు పోస్తున్నాయని చెరువులు పటిష్ఠతకు చర్యలు చేపట్టాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, అన్ని మండలాల మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడివోలు, ఎంపీవోలు తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి



జయశంకర్ భూపాలపల్లి: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం మరింతగా బలపడుతోందని, దీని ప్రభావంతో రానున్న రెండు రోజుల్లో జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, రెండు రోజులు జిల్లా యంత్రాంగం అత్యంత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. అన్ని శాఖల జిల్లా అధికారులు, తహశీల్దార్లు, ఎంపిడీఓలు కార్యస్థానాల్లో అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షించాలని ఆదేశించారు. జిల్లాకు వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్ ప్రకటించిందని జిల్లా యంత్రాంగం సూచనలను పాటిస్తూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అత్యవసరమైతే తప్ప ప్రజలుఇండ్ల నుండి బయటకి రావొద్దని, ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని సూచించారు. వరద నీరు చేరి ప్రమాదకరంగా ఉన్న రహదారుల్లో ప్రయాణాలు చేయొద్దని అట్టి రహదారుల్లో రవాణా నియంత్రణకు భారికేడింగ్, ట్రాక్టర్లు వంటి వాహనాలు అడ్డుపెట్టాలని యంత్రాంగాన్ని ఆదేశించారు. చెరువులు పటిష్ఠతను పరిశీలిస్తూ పరిరక్షణ చర్యలు చేపట్టాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, వంకలు, నదులు, చెరువులను చూసేందుకు ప్రజలు వెళ్ళొద్దని ప్రమాదం పొంచిఉందని ఆయన తెలిపారు. వర్షాలు తగ్గే వరకు వ్యవసాయ కూలీలు పనులకు వెళ్ళొద్దని తెలిపారు. పశువులను మేతకు వదలకుండా ఇంటి పట్టునే ఉంచాలని, ముంపు గ్రామాల్లో ఎత్తైన ప్రదేశంలో పశువులు ఉంచాలని సూచించారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్ళొద్దని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విపత్తువేళ ప్రజల రక్షణలో భాగస్వాములు కావాలని ఆయన పేర్కొన్నారు. భారీ వర్షాల కారణంగా అకస్మాత్తుగా వాగులు, చెరువుల్లో నీటిమట్టం పెరిగే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంత ప్రజలు అధికారుల సూచనలను పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే యంత్రాంగం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. ఏదేని అత్యవసర సేవలకు జిల్లా కలెక్టర్ కార్యాలయంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో కంట్రోల్ రూములు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కలెక్టరేట్ నందు 24 గంటలు పనిచేయు విధంగా ఏర్పాటు చేసిన 9030632608, 18004251123 కంట్రోల్ రూము నంబర్లకు ఫోన్ చేయాలని ప్రజలకు సూచించారు.

# ఇన్ స్టాం గ్రాంలో బాలిక ట్రాప్

హైదరాబాద్: సోషల్ మీడియా పరిచయం ఓ బాలికను తీవ్ర ఇబ్బందుల్లోకి నెట్టింది. ఇన్ స్టాగ్రాంలో పరిచయమైన ఓ వ్యక్తి బాలికను 20 రోజులుగా గదిలో బంధించి వేధించిన ఘటన హైదరాబాద్‌లో వెలుగుచూసింది. పోలీసులు, బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబ్ నగర్ జిల్లాకుచెందిన కృష్ణచైతన్య.. భైంసాకు చెందిన విద్యార్థినిని ఇన్ స్టాగ్రాంలో ట్రాప్ చేశాడు. అతనితో పరిచయమైన క్రమంలో బాలికను పెళ్లి చేసుకుంటానని నమ్మించిన నిందితుడు ఆమె హైదరాబాద్ వచ్చేలా చేశాడు. నగరానికి చేరుకున్న అనంతరం నారాయణగూడలోని ఓ హోటల్‌కు తీసుకెళ్లాడు. ఇలా బాలికను 20 రోజులుగా ఓ హోటల్ రూంలో బంధించి వేధించాడు. ఈ క్రమంలో బాలిక అస్వస్థతకు గురి కాగా.. స్థానిక ఆస్పత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించాడు. డోర్‌కు లాక్ వేసి..బాలికను పెళ్లి చేసుకుంటానని నమ్మించి.. నారాయణగూడలోని ఓ హోటల్ రూంకు తీసుకొచ్చాడు. ఆమె గది లోపలికి వెళ్లగానే బయట డోర్ లాక్ చేసి అక్కడి నుంచి పరారయ్యాడు. దీంతో బాధిత బాలిక తల్లిదండ్రులకు ఫోన్ చేసి సమాచారం ఇచ్చింది. అంతేకాకుండా లైవ్ లొకేషన్‌ను వాట్సాప్‌లో షేర్ చేసింది. ఈ క్రమంలో ఆందోళనతో నగరానికి చేరిన బాలిక తల్లిదండ్రులు షీ టీమ్స్‌ను ఆశ్రయించారు. వెంటనే స్పందించిన షీ టీమ్స్, నారాయణగూడ పోలీసుల సహకారంతో బాలికను రెస్క్యూ చేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడు బీటెక్ పూర్తి చేసి.. నగరంలో సాఫ్ట్ వేర్ కోర్సు చేస్తున్నాడని.. అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

# ఎల్జీ ఫ్రీ సర్వీస్ ఆఫర్

హైదరాబాద్: భారీ వర్షాలు, వరదలు తెలుగు రాష్ట్రాలను అతలాకుతలం చేసిన విషయం తెలిసిందే. భారీగా వరదలు ముంచెత్తడంతో బాధితులు సర్వం కోల్పోయి రోడ్డున పడ్డారు. ఈ క్రమంలో ప్రభుత్వాలు వారిని ఆదుకునే పనిలో నిమగ్నమయ్యాయి. ఇటు రాజకీయ నాయకులు, సినీ నటులు, వ్యాపార వేత్తలతోపాటు పలువురు ప్రముఖులు వరద బాధితులకు తమకు తోచిన విధంగా సాయం చేస్తున్నారు. ఇటు రెండు తెలుగు రాష్ట్రాల సీఎం సహాయ నిధికి మనీని ట్రాన్సఫర్ చేస్తున్నారు. ప్రముఖ ఎలక్ట్రానిక్ కంపెనీ.. ఎల్జీ సంస్థ కూడా వరద బాధితులకు సాయం చేసేందుకు ముందుకు వచ్చింది. వరద బాధితులకు ఉచిత సేవలు అందిస్తామంటూ ప్రకటించింది.ఇందుకు సంబంధించి ఇతర మీడియాలో వచ్చిన కథనాల ప్రకారం పూర్తి వివరాల్లోకి వెళితే.. తెలుగు రాష్ట్రాల్లోని విజయవాడ, ఎన్టీఆర్, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో వరద భారీగా ముంచెత్తడంతో ఇళ్లలోని టీవీలు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు పాడైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో వారికి ఉచిత సేవలు అందించేందుకు ప్రముఖ ఎల్జీ ఎలక్ట్రానిక్ సంస్థ ముందుకువచ్చింది. వరద నీటిలో తడిచిన ఎల్జీ ఎలక్ట్రానిక్స్ వస్తువులకు ఉచితంగా సర్వీస్ అందిస్తామని స్పష్టం చేసింది. అదేవిధంగా స్పేర్ పార్టులపై 50 శాతం డిస్కౌంట్ కూడా ఇస్తామంటూ వెల్లడించింది. వరద బాధితులు తమ ఎల్జీ వస్తువులు పాడైతే తమను సంప్రదించాల్సిందిగా సదరు సంస్థ కోరింది. దీంతో వరద బాధితులకు కొంత ఊరట లభించనున్నది.

# నీటి కుంటలో మునిగి బాలుడి మృతి

రంగారెడ్డి: వట్టినాగులపల్లి లో నిన్న అదృశ్యమైన 3 వ తరగతి విద్యార్థి మృతి చెందాడు. నీళ్లు నిలువ చేసిన నీటి గుంటలో పడి శ్రీనివాస్ దుర్మరణం చెందాడు. ఆడుకోవడానికి బయటకు వెళ్లిన విద్యార్థి, ప్రమాదవశాత్తు నీటి గుంట లో పడ్డాడు. ఈత రాకపోవడంతో గుంట లో మునిగి పోయి ప్రాణాలు విడిచాడు. మద్యాహ్నం నుండి శ్రీనివాస్ కనిపించక పోవడంతో తల్లిదండ్రులు చుట్టూ పక్కల వెతికారు. ఆచూకీ లభించక పోవడంతో పోలీసులను ఆశ్రయించారు. బాలుడి కోసం పోలీసులు తీవ్రంగా గాలింపు చర్యలు చేపట్టారు. సోమవారం ఉదయం నీటి కోసం తొవ్విన భారీ గుంట లో బాలుడి శవం దొరికింది. బాలుడి శవం చూసి కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. గత నెల నీటి గుంటలను రెవెన్యూ అధికారులు జేసీబీ తో కూల్చివేసారు. అయినా అక్రమంగా నీటు దందా కొనసాగుతోంది.

# ప్రకాశం బ్యారేజీని పడవలు ఢీకొట్టిన ఘటనపై ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నాం

- విచారణలో ఒక్కో అంశం బయటకు వస్తోంది
- అందరికీ అన్నం పెట్టే అన్నదాతలకు నష్టం కలిగించాలనుకునే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవు..
- మా ప్రభుత్వం నిర్మాణం పరంగా దృష్టిసారిస్తుంటే ప్రతిపక్షం విధ్వంసం దిశగా ముందుకెళ్తోంది
- ఘటనపై ముఖ్యమంత్రి చాలా సీరియస్ గా ఉన్నారు
- కౌంటర్ వెయిట్ల పునరుద్ధరణ పనులను రెండు రోజుల్లో పూర్తిచేస్తాం
- మీడియాతో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

ప్రకాశం బ్యారేజీని అయిదు పడవలు ఢీకొన్న ఘటనపై ముమ్మర దర్యాప్తు జరుగుతోందని..అందరికీ అన్నంపెట్టే అన్నదాతలకు నష్టం చేకూర్చడానికి ప్రయత్నించిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు హెచ్చరించారు. మంత్రి ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్లో మీడియాతో మాట్లాడారు. 1854 నుంచి 1952 వరకు దాదాపు 100 సంవత్సరాల పాటు ఉమ్మడి కృష్ణా, గుంటూరు, ప్రకాశం, పశ్చిమగోదావరి జిల్లాలకు బ్యారేజీ సేవలందించిందని. 1952 లో వచ్చిన వరదలకు బ్యారేజీ దెబ్బతినడంతో ప్రభుత్వం పునర్నిర్మాణం చేసి మాజీ ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు గారి పేరును పెట్టడం జరిగిందన్నారు. ఆపై 1957 నుంచి దాదాపు 13.8 లక్షల ఎకరాలకు సాగునీరు, లక్షలాది ప్రజలకు తాగునీరు ప్రకాశం బ్యారేజీ ద్వారా అందుతున్నాయి. ఈ బ్యారేజీ ఉమ్మడి కృష్ణా, గుంటూరు, ప్రకాశం, పశ్చిమగోదావరి జిల్లాలకు వరప్రదాయనిగా నిర్విరామంగా సేవలందిస్తోంది. ఆ విధంగా పాత ఆనకట్ట వంద సంవత్సరాలు, కొత్త ఆనకట్టకు దాదాపు 70 సంవత్సరాల చరిత్ర ఉంది. అంటే దాదాపు 170 సంవత్సరాల ఘన చరిత్ర ప్రకాశం బ్యారేజీ కి ఉంది. 11,42,000 క్యూసెక్కుల వరద నీరు వచ్చిన కీలక పరిస్థితిలో ఐదు పడవలు ప్రకాశం బ్యారేజీని ఢీకొనడం వెనుక కుట్ర కోణం ఉందనే అభిప్రాయం అందరిలోనూ ఉంది. ఘటనపై వాస్తవాలను వెలికి తీసేందుకు దర్యాప్తు సంస్థలు ముమ్మర విచారణ సాగిస్తున్నాయి. ఒక్కొక్కటి 40-50 టన్నుల బరువున్న ఐదు పడవలు అధిక వరద వస్తున్న సమయంలో ప్రకాశం బ్యారేజీకి చెందిన 67, 69, 70 గేట్లను దాటుకొని కౌంటర్ వెయిట్ ని బలంగా ఢీకొట్టడం జరిగింది. అదృష్టవశాత్తు బ్యారేజీకి సంబంధించిన ప్రధాన కట్టడానికి గానీ గేట్లకుగానీ ఎలాంటి నష్టం వాటిల్లకుండా బోట్లు కౌంటర్ వెయిట్ ను ఢీకొన్నాయి. నిజంగా గేట్లను గాని ప్రధాన కట్టడాన్ని గాని ఢీకొని ఉంటే ఐదారు జిల్లాలకు ఎంత నష్టం జరిగేదో ఊహించడానికి కష్టంగా ఉంది. ఈ మొత్తం ఘటనపై దర్యాప్తు చేయాలని ఇరిగేషన్ శాఖ నుంచి పోలీస్ శాఖకు ఫిర్యాదు చేయడం జరిగింది. దర్యాప్తు చాలా వేగంగా జరుగుతోంది. ఈ మొత్తం ఘటన పలు అనుమానాలకు తావిస్తోందని.. రైతులు, రైతు సంఘాలు అంటున్నాయి. ఇలాంటి అధిక బరువు కలిగిన బోట్లను సాధారణంగా నది ఒడ్డున లంగర్ వేసి ఉంచుతారు. ఒక్కో బోటు విలువ రూ. 40-50 లక్షలు ఉంటే.. అంతటి విలువైన 3 బోట్లను ఒకే ప్లాస్టిక్ తాడుతో కట్టడం చాలా అనుమానాలకు తావిస్తోంది. ఇంతటి విలువైన పడవలను జాగ్రత్త చేసుకోకుండా ఉద్దేశపూర్వకంగానే ఇలా బ్యారేజీని ఢీకొట్టేలా చేశారా అనే అనుమానాలు పెద్దఎత్తున వస్తున్నాయి. మొత్తం ఐదు పడవల్లో ఒక పడవ గేట్ల మధ్య నుంచి కిందకు వెళ్లిపోగా మూడు పడవలను గుర్తించడం జరిగింది. మరో పడవ ఆచూకీ తెలుసుకుంటున్నాం. గుర్తించిన మూడు పడవలకు యజమాని ఒకరే కావడం అనుమానానికి దారితీస్తోంది. ఈ పడవల యజమాని అయిన ఉషాద్రి.. కోమటి రామ్మోహన్ కు అనుచరుడిగా ఉన్నారు. ఈ రామ్మోహన్ తలశిల రఘురాంతో బంధుత్వం ఉండటం అనుమానాలకు తావిస్తోంది. గత ప్రభుత్వ అండదండలతో నందిగం సురేష్ వీరంతా సిండికేట్ గా ఏర్పడి డ్రెడ్జింగ్ ద్వారా ఇసుకను అక్రమంగా లూటీ చేశారు. పడవలకు వైఎస్ఆర్ సీపీ రంగులు కూడా ఉండడం.. ఈ బోట్లు అధికారిక పార్టీకి సంబంధించినవి అని చెప్పేలా రంగులు వేసుకున్న పరిస్థితి కనిపించింది. ఇలా దర్యాప్తులో ఒక్కో విషయం బయటకు వస్తోంది. బోట్లను లంగరు వేసుకొని జాగ్రత్తగా పెట్టుకోవాలని స్థానికులు చెప్పినా సరే నిర్లక్ష్యం చేశారంటే వారి మనసులో వేరే తప్పుడు భావన ఉందని దర్యాప్తులో కూడా అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ మూడు బోట్లు అంతకుముందు గుంటూరు జిల్లా ఉద్ధండరాయునిపాలెం వైపు ఉండేవి.. ఈ వరదకు కొన్ని రోజుల ముందే వాటిని ఎన్టీఆర్ జిల్లా గొల్లపూడి వైపు తీసుకొచ్చి ప్లాస్టిక్ వైరుతో కట్టి ఉంచినట్లు తెలుస్తోంది. అంటే ఉద్దేశపూర్వకంగానే వరద వేగానికి కొట్టుకొచ్చేలా ఉంచారా అనే అనుమానం వస్తోంది. ప్రకాశం బ్యారేజీకి నష్టం కలిగించి ప్రభుత్వానికి చెడ్డపేరు కలిగించాలనే ఆలోచన వారిలో ఉందా అనే అనుమానం వస్తోంది. వైఎస్ఆర్ సీపీకి మొదటి నుంచి కూడా కుర్చీ కోసం, పదవుల కోసం బరితెగించే మనస్తత్వం ఉంది. రైతు ఆరుగాలం శ్రమించి కష్టపడి పంట పండిస్తే ఆ పంటకు సైతం నిప్పు పెట్టిన చరిత్ర వారిది. తప్పులు చేసిన వారు ఎంతటి వారైనా వదిలిపెట్టకుండా కఠిన చర్యలు తప్పవు.ప్రస్తుతం అనుభవజ్ఞులైన కన్నయ్య నాయుడు గారి నేతృత్వంలో కౌంటర్ వెయిట్లను ఐరన్ దిమ్మలతో ఏర్పాటు చేయడం జరుగుతుంది. రెండు రోజుల్లోగా పనుల పూర్తికి కృషిచేస్తున్నాం. ఏ చిన్న రిస్కు కూడా తీసుకోకుండా ఈ పనులు చేపడుతున్నాం. దేశ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా వరద ప్రవాహం వెళ్తుండగానే తుంగభద్ర డ్యామ్ గేటును బిగించిన పని కన్నయ్యనాయుడు నేతృత్వంలో జరిగింది. వరద ప్రవాహానికి గేటు కొట్టుకుపోతే రైతుల కళ్ళల్లో నీళ్లు చూశాను.. మళ్లీ తిరిగి గేటు అమర్చిన తర్వాత అదే రైతుల కళ్ళల్లో ఆనందం చూసానని ఆరోజు కన్నయ్య నాయుడు చెప్పారు. అందుకే ఆయన సూచనలు సలహాలతో ప్రకాశం బ్యారేజీ విషయంలో కూడా ముందుకెళ్లాలని గౌరవ ముఖ్యమంత్రి సూచించారు. ఎక్కడా చిన్న పొరపాటుకు తావు లేకుండా ప్రస్తుతం పనులు జరుగుతున్నాయి. చాలా జాగ్రత్తగా హ్యాండిల్ చేస్తూ రెండు రోజుల్లో పనుల పూర్తికి కృషి చేయడం జరుగుతుంది. రాజకీయపరంగా కాకుండా ప్రకాశం బ్యారేజీ భద్రత పరంగా ఘటనపై ముమ్మర దర్యాప్తు చేస్తున్నట్లు మంత్రి రామానాయుడు తెలిపారు.

# బంగ్లాదేశ్‌తో టీ20 సిరీస్‌కు సూర్యకుమార్ యాదవ్!



ఇంటర్నెట్ డెస్క్: ఇటీవల జరిగిన బుచ్చిబాబు టోర్నీలో గాయపడ్డ సూర్యకుమార్ యాదవ్ దులీప్ ట్రోఫీ తొలి రౌండ్ మ్యాచ్‌కు దూరమైన విషయం తెలిసిందే.

దీంతో తన ఫామ్‌ని నిరూపించుకుని బంగ్లాదేశ్‌తో జరిగే టెస్ట్ సిరీస్ జట్టులో చోటు సంపాదించాలనుకున్నాడు. కానీ, గాయపడటంతో సూర్య ఆశలపై నీళ్లు చల్లినట్టు అయింది. కుడి చేతి బొటనవేలు గాయంతో బాధపడుతున్న సూర్య.. ప్రస్తుతం బెంగళూరులోని ఎన్‌సీఎలో కోలుకుంటున్నాడు. ఇటీవల బీసీసీఐ వర్గాలు సూర్యని కలిశాయి. అతను వంద శాతం కోలుకున్నట్లు తెలిపాయి. అంతేకాదు.. వచ్చే నెలలో బంగ్లాదేశ్‌తో జరగనున్న టీ20 సిరీస్‌లో ఆడటానికి సూర్య సిద్ధంగా ఉన్నట్లు సమాచారం.

ప్రస్తుత పరిస్థితులను బట్టి సెప్టెంబర్ 12 నుంచి జరిగే దులీప్ ట్రోఫీ రెండో రౌండ్ మ్యాచ్‌లో సూర్య పాల్గొంటాడా లేదా అనే దానిపై ఇంకా స్పష్టత లేదు. మరో విషయం ఏంటంటే.. ఇండియా సి జట్టులో సూర్య స్థానంలో మరో ఆటగాడిని ఎంపిక చేయలేదు. సెప్టెంబరు 19 నుంచి ప్రారంభమయ్యే మూడో రౌండ్ మ్యాచ్‌లో సూర్య ఆడే అవకాశాలున్నాయి. సూర్య టెస్టుల్లోకి పునరాగమనం చేయాలంటే దులీప్ ట్రోఫీ అతడికి కీలకం. ఇక్కడ రాణిస్తేనే ముమ్ముందు న్యూజిలాండ్, ఆస్ట్రేలియాతో జరిగే సిరీస్‌లకు పోటీలో ఉండే ఛాన్స్ ఉంటుంది. ఏది ఏమైనా.. అక్టోబర్‌లో బంగ్లాదేశ్‌తో జరిగే మూడు టీ20ల సిరీస్‌లో సూర్యకుమార్ ఆడే అవకాశాలు మెండుగా ఉన్నాయి.

# హాలీవుడ్ రేంజ్ లో పాస్టర్..

## ఎట్టకేలకు అరెస్ట్

న్యూఢిల్లీ: స్వయం ప్రకటిత దేవుళ్లుగా చలామణి అయ్యేవారిని మనం చాలా మందిని చూస్తూనే ఉంటాం. బాబాలు, పాస్టర్ల పేర్లతో తాము దేవుళ్లు పంపిన దూతలు అని.. తామే దేవుళ్లమని.. ప్రజలను నమ్మించి అడ్డంగా దోచుకునే దొంగల లోగుట్టు ఇప్పటికి ఎంతోమందిది బయటపడింది. అమాయక ప్రజలను మోసం చేస్తూ.. వారి నుంచి డబ్బులు దండుకుని.. ఒక సామ్రాజ్యమే ఏర్పాటు చేసుకున్నవారు చాలా మంది ఉన్నారు. భక్తి, దేవుడి ముసుగులో అక్రమ కార్యకలాపాలు సాగిస్తూనే ఉంటారు. డబ్బు, డ్రగ్స్, అమ్మాయిలు, ఆయుధాలు, ఉగ్రవాదులు.. ఇలా చట్టవ్యతిరేక పనుల్లో భారీగా డబ్బులు దండుకుంటూ ఉంటారు. ఇలాగే ఓ పాస్టర్ చేస్తున్న అరాచకాలను తట్టుకోలేని ప్రభుత్వం అతడ్ని అరెస్ట్ చేయాలని ఆదేశించింది. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు 2వారాలపాటు అనేక రకాల ప్రయత్నాలు చేసి ఎట్టకేలకు అరెస్ట్ చేశారు. ఈ సంఘటన ఫిలిప్పీన్స్‌లో చోటు చేసుకుంది.ఫిలిప్పీన్స్‌లోని దావోవ్ నగరంలో తన సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేసుకుని అనేక అరాచకాలకు పాల్పడుతున్న పాస్టర్ అపోలో క్విబోలాయ్‌ని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ విశ్వం మొత్తానికి తాను యజమానిని అని.. అంతేకాకుండా దేవుడు ఎంపిక చేసిన బిడ్డను అని ప్రకటించుకున్న అపోలో.. ఏకంగా ఒక సామ్రాజ్యాన్నే ఏర్పాటు చేసుకున్నాడు. ది కింగ్‌డమ్ ఆఫ్ జీసెస్ క్రైస్ట్ పేరుతో 75 ఎకరాల్లో ఒక పెద్ద సామ్రాజ్యాన్ని స్థాపించుకున్నాడు. ఇందులో 75వేల సీట్ల కెపాసిటీ ఉన్న ఒక భారీ స్టేడియంతోపాటు ఓ ప్రార్థనా మందిరం, మరో 40 బిల్డింగ్‌లు ఉన్నాయి. ఇక అతడికి 70 లక్షల మంది భక్తులు ఉన్నట్లు అధికారులు అంచనా వేశారుఫిలిప్పీన్స్ మాజీ అధ్యక్షుడు రోడ్రిగో డ్యూటెర్టోకు అపోలో క్విబోలాయ్ బాగా దగ్గరి వ్యక్తి. అంతేకాకుండా రోడ్రిగో డ్యూటెర్టోకు ఆధ్యాత్మిక సలహాదారుడిగా కూడా ఈ అపోలో క్విబోలాయ్ పనిచేశారు. అయితే రోడ్రిగో ఫిలిప్పీన్స్ అధ్యక్ష పదవి నుంచి దిగిపోయినప్పటి నుంచి అపోలోకు కష్టాలు ప్రారంభం అయ్యాయి. ఈ క్రమంలోనే 2021లో అపోలో క్విబోలాయ్‌పై అమెరికాలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ పలు అభియోగాలను మోపింది. చిన్న పిల్లలను సెక్స్ రాకెట్‌లోకి దింపడం.. ప్రజలను మోసం చేయడం.. భారీగా డబ్బును స్మగ్లింగ్ చేయడం వంటి అనేక కేసులను అపోలో క్విబోలాయ్‌పై మోపారు. ఫిలిప్పీన్స్ నుంచి అతడు బాలికలు, మహిళలను అమెరికాకు తరలిస్తున్నట్లు అమెరికా ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ ఎఫ్‌బీఐ పేర్కొంది. అంతేకాకుండా చారిటీ రూపంలో డబ్బును అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించింది. తన వ్యక్తిగత మహిళా సహాయకురాళ్లతో అతడు లైంగిక వాంఛలను తీర్చుకున్నట్లు కూడా అపోలో క్విబోలాయ్‌పై అనేక అభియోగాలు నమోదయ్యాయి.దుబాయ్‌లో చిక్కుకున్నవారికి గుడ్‌న్యూస్అతడిపై కోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎలాగైనా సరే అపోలో క్విబోలాయ్‌ని అరెస్ట్ చేయాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. దీంతో ప్రభుత్వం రంగంలోకి దిగింది. ఏకంగా 2 వారాల పాటు సాగిన హైడ్రామా అనంతరం ఆదివారం అతడ్ని అరెస్ట్ చేశారు. 'ది కింగ్‌డమ్ ఆఫ్ జీసెస్ క్రైస్ట్' సామ్రాజ్యాన్ని దాదాపు 2వేలమంది పోలీసులు ముట్టడించారు. అది తెలుసుకున్న అపోలో మద్దతుదారులు.. దాని చుట్టూ ఒక కవచంలా ఏర్పడి భద్రతా దళాలు లోపలికి రాకుండా అడ్డుకున్నాయి. దీంతో పోలీసులు హెలికాప్టర్లను రంగంలోకి దించారు. ఈ క్రమంలోనే 2 వారాలపాటు ఈ ఆపరేషన్ జరిగింది. ఈ క్రమంలోనే అపోలో క్విబోలాయ్.. ఆ ప్రాంగణంలోని ఓ బంకర్‌లో దాక్కున్నట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. దీంతో గ్రౌండ్ పెనిట్రేటింగ్ రాడార్‌ను తీసుకువచ్చి.. అతడు భూమి లోపల ఉన్నట్లు గుర్తించారు. ఈ క్రమంలోనే అపోలో నుంచి ప్రభుత్వానికి ఒక సమాచారం అందింది. తనతంట తానుగా ఆదివారం లొంగిపోతానని తన లాయర్ ద్వారా అపోలో అధికారులకు సమాచారం ఇచ్చాడు. ఆ తర్వాత పోలీసులకు పట్టుబడ్డాడు. అయితే తన అరెస్ట్ వెనక దెయ్యం ఉందని అపోలో క్విబోలాయ్ వ్యాఖ్యానించడం గమనార్హం. ఇక ఎలాంటి ఘర్షణలు లేకుండా అపోలో లొంగిపోవడంతో పోలీసులు, ప్రభుత్వం ఊపిరి పీల్చుకుంది.

# ప్రపంచంలో టాప్-5 బ్యాట్స్‌మెన్ ఎవరో చెప్పేసిన కేఎల్ రాహుల్..



చాలా ఇంటర్వ్యూల్లో క్రికెటర్లను ఫేవరెట్ క్రికెటర్లు ఎవరు? బెస్ట్ బ్యాటర్ ఎవరు? వంటి ప్రశ్నలు అడుగుతుంటారు. తాజాగా టీమ్ ఇండియా స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ కేఎల్ రాహుల్‌కు కూడా ఇలాంటి ప్రశ్నలు ఎదురయ్యాయి.

ఓ ఫన్నీ సెషన్‌లో పాల్గొన్న రాహుల్, ప్రస్తుతం ప్రపంచంలో టాప్-5 బ్యాటర్లు, బౌలర్లను సెలక్ట్ చేశాడు. ఈ వీడియో ఇప్పుడు ఇన్‌స్టాగ్రామ్‌లో వైరల్ అవుతోంది.

**టాప్ ఫైవ్ బ్యాటర్లు ఎవరు?**

ఈ సెషన్‌లో కేఎల్ రాహుల్‌కి హోస్ట్ రాజ్ వర్మ ఓ ఫన్నీ ఛాలెంజ్ ఇచ్చారు. తాను ఒక్కో బ్యాటర్ పేరు చెప్తే, వారికి టాప్ ఫైవ్‌లో ఏ ర్యాంక్ ఇస్తారో చెప్పాలని రాహుల్‌ను అడిగారు. ఇక్కడ ట్విస్ట్ ఏంటంటే... ఒక ప్లేయర్‌కి ర్యాంక్ ఇచ్చాక, తర్వాత ప్లేయర్‌గా ఎవరి పేరు చెబుతారో తెలియదు. కాబట్టి ముందుగానే తెలివిగా ర్యాంకులు కేటాయించాలి. ఈ వీడియోను స్నాక్స్‌గేమింగ్ ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్‌లో పోస్ట్ చేశారు.

రాహుల్‌కు మొదట ట్రావిస్ హెడ్ పేరు ఇచ్చారు. అతనికి ఐదో ర్యాంక్ కేటాయించాడు. చాలా పెద్ద ప్లేయర్ల నేమ్స్ తర్వాత రాబోతున్నట్లు రాహుల్ ముందే ఊహించాడు. అందుకే ట్రావిస్ హెడ్‌కి చివరి ర్యాంక్ ఇచ్చినట్లు చెప్పాడు. ఆ తర్వాత టీమ్ ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ పేరు చెప్పారు. వెంటనే రాహుల్ సెకండ్ ర్యాంక్ ఇచ్చాడు. పాకిస్థాన్ స్టార్ బ్యాటర్ బాబర్ అజామ్ పేరు సూచించగా, నాలుగో ర్యాంక్ ఇచ్చాడు. తర్వాత టీమ్ ఇండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌కి 3, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీకి టాప్-1 ర్యాంక్ ఇచ్చాడు.

# ఎందుకీ హై డ్రా మా లాడులు..?

- అక్రమమని తెలిసి పర్మిషన్లు ఎందుకు ఇచ్చారు?
- కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

కరీంనగర్: హైడ్రాపై వివెన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంపట్ల ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను దారి మళ్లించేందుకు హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రామాలాడుతోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి మండిపడ్డారు. గత కొద్దిరోజులుగా హైడ్రా వ్యవహరిస్తున్న తీరును చూస్తుంటే విశ్వాసం పోతోందన్నారు. సామాన్యులను కూడా ఇబ్బంది పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేను మొదట హైడ్రాకు సపోర్ట్ చేసిన. పెద్దలు అక్రమంగా కట్టుకున్న భవనాలను, విల్లాలను, ఫాంహౌజ్ లను కూలిస్తే సమర్థించిన. కానీ పొట్టకూటి కోసం వ్యాపారం చేసుకునే షాపులను, పేదల ఇండ్లను కూలుస్తున్నరు. ఇకపై ఊరుకునే ప్రసక్తే లేదు. హైడ్రా వ్యవహరిస్తున్న తీరు సరికాదు. ఎందుకీ హైడ్రామాలు? అక్రమ భవనాలకు ఎఫ్ టీఎల్, బఫర్ జోన్లలో కడుతున్న ఇండ్లకు పర్మిషన్ ఎందుకు ఇచ్చారు? ఇప్పుడెందుకు కూలుస్తున్నారో ప్రభుత్వం సమాధానం చెప్పాలి. అని చెప్పారు. బీజేపీ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో బండి సంజయ్ తోపాటు ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్, జిల్లా అధ్యక్షులు గంగడి క్రిష్ణారెడ్డి మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ బీజేపీ లీగల్ సెల్ రాష్ట్ర నాయకులు ఆంటోనీ రెడ్డి దేశం, సమాజం కోసం పనిచేసే ఏకైక పార్టీ బీజేపీ మాత్రమే. 18 కోట్ల సభ్యత్వ నమోదు చేసి ప్రపంచ రికార్డు స్రుష్టించిన పార్టీ బీజేపీ. ఈసారి మరో 10 కోట్ల మందిని సభ్యులుగా చేర్చాలని హైకమాండ్ నిర్ణయించింది.

తెలంగాణలో 77 లక్షల మంది పార్లమెంట్ ఎన్నికల్లో ఓటేశారు. వాళ్లందరినీ బీజేపీ సభ్యులుగా చేర్చాలిన అవసరం ఉంది. అదే విధంగా సభ్యత్వ నమోదులో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం అగ్రభాగాన ఉండాలి. అది జరగాలంటే ప్రతి పోలింగ్ బూత్ లోనూ అత్యధిక సభ్యత్వాన్ని నమోదు చేయాలి. అత్యధిక సభ్యత్వాన్ని నమోదు చేసిన పోలింగ్ బూత్ కమిటీలను సన్మానిస్తా. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలవాలంటే, అత్యధికంగా బీజేపీ సభ్యులుగా చేర్చాల్సిన అవసరం ఉంది. స్థానిక ఎన్నికల్లో పోటీ చేసి గెలవాలనుకునే వాళ్లకు ఇది మంచి అవకాశం. పార్టీ కోసం పనిచేసే వారికే టికెట్లు ఇస్తాం. ఈ విషయంలో నా దగ్గర పైరవీలు నడవవు. ఎవరు పార్టీ కోసం పనిచేస్తున్నారు? ఎవరు స్వప్రయోజనాల కోసం పనిచేస్తున్నారో ఎప్పటికప్పుడు నివేదికలొస్తున్నాయి. బిఅరెస్ అవుట్ డేటెడ్ పార్టీ రాష్ట్ర ప్రజలంతా బీఆర్ఎస్ కు నో ఎంట్రీ బోర్డు పెట్టేశారు. కేసీఆర్ ఎన్ని యాగాలు చేసినా ఉపయోగం లేదు. బిడ్డ జైలు నుంచి బయటకు రాగానే యాగం చేస్తున్నాడు. చేతనైతే వరదలవల్ల నష్టపోయిన వారి కోసం కేసీఆర్ యాగాలు చేయాలి. రాష్ట్రమంతా భారీ వర్షాలు, వరదలతో అతలాకుతలమవుతుంటే కేసీఆర్ కనీసం ఎందుకు స్పందించడం లేదు? ప్రధాన మంత్రి మోదీ, హోంమంత్రి అమిత్ షా సీఎంతో మాట్లాడారు. కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి రాష్ట్రంలో ఏరియల్ సర్వే చేశారు. కానీ ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ వరద బాధితులను పరామర్శించలేదు? కనీసం ఎందుకు స్పందించడం లేదు అందుకే ప్రజలంతా ఆయనకు నో ఎంట్రీ' బోర్డు పెట్టేశారు. కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో విరక్తి మొదలైంది. అతి తక్కువ కాలంలో ప్రజల నుండి వ్యతిరేకత ఎదుర్కొంటున్న పార్టీ కాంగ్రెస్ మాత్రమే. ఇగ కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా హైడ్రా పేరుతో డైవర్ట్ చేస్తూ హైడ్రామాలాడుతోంది. హైడ్రా తో సామాన్యులను ఇబ్బంది పెడుతున్నారు. హైడ్రా పై విశ్వాసంపోతుంది. నేను మొదట హైడ్రా కి సపోర్ట్ చేశాను. పెద్దలు అక్రమంగా కట్టుకున్న భవనాలను, విల్లాలను, ఫాంహౌజ్ లను కూలిస్తే సమర్థించినం. కానీ పొట్టకూటి కోసం వ్యాపారం చేసుకునే షాపులను, పేదల ఇండ్లను కూలుస్తున్నరు. ఊరుకునే ప్రసక్తే లేదు. హైడ్రా వ్యవహరిస్తున్న తీరు సరికాదు. అక్రమ భవనాలకు, ఎఫ్ టీఎల్, బఫర్ జోన్లలో కడుతున్న ఇండ్లకు పర్మిషన్ ఎందుకు ఇచ్చారు? ఇప్పుడెందుకు కూలుస్తున్నారో సమాధానం చెప్పాలి. ఆపదలో ఉన్న ప్రజలను ఆదుకోవాలి.

**పాయల శంకర్, ఆదిలాబాద్ ఎమ్మెల్యే**

దేశం ఫస్ట్..పార్టీ నెక్స్ట్.వ్యక్తి లాస్ట్ అనే నినాదంతో పనిచేస్తున్న బీజేపీలో ప్రతి ఒక్కరూ చేరాల్సిన అవసరముంది. సభ్యత్వ నమోదులో కార్యకర్తలు ముందుండాలి. ప్రజా సమస్యలపై పోరాడుతున్న ఏకైక పార్టీ బీజేపీ మాత్రమే. జైనూర్ లో ఆదివాసీ మహిళపై లైంగికదాడి చేసి హత్యాయత్నం చేసిన గూండాలను ఎంఐఎం సమర్థిస్తుండటం సిగ్గు చేటు.

# తగ్గేదేమి లేదంటున్న డాక్టర్లు

కోల్ కత్తా: వైద్యురాలిపై జరిగిన హత్యాచారానికి నిరసనగా ఆందోళనల చేస్తున్న డాక్టర్లు సాయంత్రం 5 గంటల్లోపు విధుల్లోకి చేరాలని, లేకుంటే కఠిన చర్యలు తప్పవని సుప్రీంకోర్టు హెచ్చరించింది. అయితే, వైద్యులు మాత్రం తగ్గేదేలే అంటున్నారు. తమ ఆందోళనలు కొనసాగిస్తామని తేల్చిచెప్పారు. ఇది ప్రజా ఉద్యమమని, ప్రభుత్వంగానీ. సర్వోన్నత న్యాయస్థానం గానీ ఈ విషయాన్ని మరిచిపోరాదని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు సోమవారం నాటి విచారణ తమను తీవ్ర నిరుత్సాహానికి గురిచేసిందని ఆందోళనలు చేస్తోన్న వైద్యుల ప్రతినిధి అన్నారు.సుప్రీంకోర్టు విచారణ మమ్మల్ని తీవ్ర నిరాశకు గురిచేసింది.. కేసును హైకోర్టు నుంచి సుప్రీంకోర్టుకు.. రాష్ట్ర పోలీసుల నుంచి సీబీఐకి బదిలీ చేశారు.. కానీ, ఇప్పటి వరకూ న్యాయం మాత్రం జరగలేదు' అని ఆర్జీ కర్ ఆసుపత్రి జూనియర్ డాక్టర్ల ప్రతినిధి వ్యాఖ్యానించారు. న్యాయస్థానానికి బెంగాల్ ప్రభుత్వం తప్పుడు సమాచారం ఇచ్చిందని ఆరోపించారు. ఆరోగ్య వ్యవస్థ కుప్పకూలిందనే విషయం సరికాదని పేర్కొన్నారు. సుప్రీంకోర్టుకు రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన అఫిడవిట్‌లో వైద్యులు విధులకు దూరంగా ఉండటం వల్ల ఆగస్టు 9 నుంచి 23 మంది రోగులు ప్రాణాలు కోల్పోయారని పేర్కొంది.మరోవైపు, జూనియర్ వైద్యులు ఏ నిర్ణయం తీసుకున్నా సంపూర్ణ మద్దతు ఉంటుందని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ బెంగాల్ విభాగం ప్రకటించింది. 'క్రూరమైన నేరాన్ని దృష్టిలో ఉంచుకుని మేము సానుకూల ఫలితాన్ని ఆశించాం.. అయినప్పటికీ కోర్టు, సీబీఐ చర్యలతో పూర్తిగా నిరుత్సాహపడ్డాం.. మా తోటి వైద్యులకు న్యాయం చేయడానికి త్వరిత విచారణ కోసం ఎటువంటి చర్యలు తీసుకోలేదు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 **SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**